ఆంధ్ర పత్రిక చందాలు

		రు	నా.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతి	...		25
భారతి (సాహిత్య మాసపత్రిక)			
సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

ఆంధ్రపత్రిక

30 1514

Regd. No. M 1118

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 50 : సంచిక 119

ఆంధ్ర పత్రిక చందా వివరం

		రు	నా.
సంవత్సరం చందా	...	28	00
అర్ధ సంవత్సరం చందా	...	14	00
మూడు మాసముల చందా	...	7	00
నెల చందా (పోస్టుఖర్చు)	...	2	50
విడి ప్రతి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినపత్రిక	...		13

(పోస్టేజి మినహాయించి వస్తాయి)

మంగళవారం 30-7-1965 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కామరాజ్‌తో చర్చలు జరిపింది కాంగ్రెస్ వ్యవహారాలపైనే

ఆంధ్రలో వారంరోజుల పర్యటన ముగించి ఢిల్లీచేరిన నెహ్రూ ప్రకటన

వివరాలు తెలిపేందుకు నిరాకరణ

న్యూఢిల్లీ, జూలై 29 :

హైదరాబాదులో తాను, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ కాంగ్రెస్ సంస్థకు సంబంధించిన వ్యవహారాలపై చర్చలు సాగించివున్నట్లు ప్రధాని నెహ్రూ నేడు ఆంధ్రరాజధానినుంచి ఢిల్లీకి చేరుకోగానే ప్రకటించారు. ఈమధ్య శ్రీ కామరాజ్ ఢిల్లీకి వచ్చిఉన్నప్పుడే ఈ మంతనాలు ప్రారంభమైనాయని, అక్కడ ఆగిన మంతనాలు తిరిగి ఇప్పుడు హైద్రాబాద్‌లో కొనసాగాయనికూడా నెహ్రూ ఈ సందర్భంలో తెలియజేశారు.

ఇప్పుడు ఆంధ్రరాజధానిలో జరిగిన ఈ మంతనాలలో కాంగ్రెస్ అగ్రనాయకులు పదవులను పదవి నంస్థలో పనిచేయడానికి సంబంధించిన సమస్యలు చర్చకు వచ్చినట్లేనా అని అడగ్గా, ప్రధానమంత్రి అవునని గాని, కాదనిగాని సమాధానంచెప్పలేదు.

ఈ ఇద్దరి మధ్యను జరిగిన మంతనాల వ్యవహారాలగూర్చి హైద్రాబాదులో "ఆంధ్ర పత్రిక" ప్రతినిధి ఇట్లా వ్రాస్తున్నారు!"

"అధికారంలో వున్న వారు సంస్థను బలపరిచేందుకు పదవులను త్యజించాలని కాంగ్రెసు కార్యవర్గంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ చేసివున్న సూచనపై కాంగ్రెస్‌సంస్థను బలపరిచే మార్గాల గూర్చి ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూతో మద్రాసు ముఖ్యమంత్రి దీర్ఘంగా సమాలోచనలు చేశారని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు. అయితే మద్రాసు ముఖ్యమంత్రి మాత్రం తమ మామూలు ధోరణిలో ఈ సమాలోచనలలో చర్చకంటకు చెప్పదగిన విషయాలేమీ లేవని ఇవ్వాళ్ల గూడా అన్నారు.

ప్రధానమంత్రి మొన్న హైద్రాబాదులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ నాడార్ పరిపాలనను, నాయకత్వాన్ని ప్రశంసించి ఉన్నారు. శ్రీ కామరాజు గూడా ఇక్కడ అన్ని సభలలోను పాల్గొని మంచి ఉత్సాహముతో ఉన్నారు. మన స్వభావము నమరించి భిన్న దృక్పథాలు ఉండక తప్పదని, భిన్న దృక్పథాలువున్నా, సమన్వయము చేసుకొని సర్దుబాటుతో వ్యవహరించుకొని, కాంగ్రెస్‌ను బలపరిచి, దేశానికి సేవ జేయడములోనే విశేషము ఉన్నదని శ్రీ నాడార్ అన్నారు.

ఢిల్లీకి నెహ్రూ ఆగమనం

పోతే ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజుల పర్యటనను ముగించుకొని శ్రీ నెహ్రూ ఇచ్చటకు రాగానే ఆయన పాలం విమానాశ్రయంలో దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రభృతులు స్వాగతం ఇచ్చారు. భారీ పరిశ్రమల మంత్రిశ్రీ సి. సుబ్రహ్మణ్యం గూడా అదే విమానంలో దిగారు. విలేకరులు ఈ సందర్భంలో శ్రీ నెహ్రూను, హైద్రాబాదులో శ్రీ కామరాజుతో జరిపిన మంతనాలను గూర్చే గాక, ఉత్తర సరిహద్దుల్లో చైనా సన్నాహాలను గూర్చి గూడా ప్రశ్నించారు. పాకిస్తాన్ వలని బెదరను గూర్చి గూడా అడిగారు.

"ఆ విషయాలపై ఇంతవరకు తెలిపిన అంశాలు తప్ప, వేరే కొత్తగా చెప్పదగిన విషయ ఏమీ కన్పించబడం లేదు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

నాగార్జున సాగర్

కామరాజ్ ప్రశంస

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 29 క్రిందటిసారి వచ్చినప్పుడు తాను నాగార్జున సాగర్ ప్రాజెక్టును మాశామని, అక్కడ పని బాగా జరుగుతోందని, ఆ ప్రాజెక్టు త్వరగా పూర్తి అయి ఫలితము శీఘ్రముగా ప్రజలకు అందినప్పుడు దాని ప్రయోజనము చక్కగా తెలుస్తుందని మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ అన్నారు.

ఈ సారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినప్పుడు శ్రీశైలముప్రాజెక్టు స్థలాన్ని, అక్కడ జరుగుతున్న అభ్యుదయక్రమాన్ని చూస్తానని అన్నారు.

మద్రాసు గవర్నరు శ్రీ విశ్వనాథమేనన్ మరియు 20 శ్రీశైలం ఇంజనీరింగు కన్సల్టెంట్లు గూడా శ్రీ నాడార్ వెంట ఉండివేశారు.

ఆయన వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వారికి అక్కడ స్వాగతమిచ్చి అక్కడక్కడ తీర్థరణను ప్రాజెక్టు నిర్మాణానికి జరుగుతున్న కృషిని వివరిస్తారు.

నేను ఇన్నిరోజులు చెప్పింది సందేశమే

నెహ్రూ ప్రకటన: ఢిల్లీకి ప్రయాణం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైద్రాబాదు, జులై 29 : ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఇవ్వాళ ఉదయం "పుష్పక్" విమానంలో బేగంపేటనుంచి ఢిల్లీకి వెళ్ళబోయేటప్పుడు వారికి హృదయపూర్వకమైన వీడ్కోలు ఇవ్వబడినది. వారంరోజులు ఆంధ్రప్రదేశ్ పర్యటనానంతరం ఆంధ్రప్రజలకు తాము మేదైనా సందేశం ఇస్తారా అని పత్రికా విలేఖరులు అడగ్గా ప్రధాన మంత్రి "ఇన్నాళ్ళనుంచీ నేను చెబుతున్నదంతా వాస్తవంగా సందేశమే-కదా!" అన్నారు. ప్రధానమంత్రి ఆ సమయంలో ఉల్లాసంగా కన్పించారు.

రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, గవర్నరు దంపతులు, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి దంపతులు, డా. బూర్గుల రామకృష్ణరావు, మంత్రులు, మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, గుజరాత్ గవర్నరు శ్రీ మెహిందీనవాజ్ జంగ్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు గొట్టిపాటి బ్రహ్మయ్య అనేక మంది శాసనసభ్యులు నగర పౌరసంఘ అధ్యక్షురాలు శ్రీమతి రాణి కుముదినీదేవి ప్రభృతులు ప్రధాన మంత్రికి విడ్కోలు ఇచ్చిన వారిలో ఉన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భములో కీ. శే. డా. పట్టాభి సీతారామయ్యగారి దౌహిత్రిని ఆమె పిల్లలను ప్రధాన మంత్రికి పరిచయం చేశారు. పట్టాభిగారి మనుమరాలు, మరి కొందరు పిల్లలు ప్రధాన మంత్రి సంతకాన్ని తీసుకున్నారు. కొందరు చిన్న పిల్లలు చుబుకాన్ని స్పృశించి ప్రధాన మంత్రి వారిని పల్కరించారు.

ప్రధాన మంత్రికి వీడ్కోలు ఇవ్వవచ్చిన నైజాంలో కరచాలనం చేసి ఆయనను పంపించారు. ఆంధ్రదేశ పర్యటనలో తీసిన ఛాయా చిత్రాల సంపుటాన్ని ఒక దాన్ని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి బహూకరించారు.

విమానాశ్రయంలో చేరిన ప్రజలు 'జయహింద్' అని నినాదాలు చేస్తూ ఉండగా ప్రధానమంత్రి విమానము "పుష్పక్" విమానాశ్రయం వదిలి వెళ్లింది.

కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దు పొడవునా పాక్ గెరిల్లా కేంద్రాలు

దాదాపు 500 నెలకొల్పబడినట్లు వార్త

శిక్షణకు చైనాకు అభ్యర్థన

న్యూఢిల్లీ, జులై 29 :

జమ్మూ - కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దు పొడుగునా ఎట్లా లేదన్నా 500 దాకా విద్రోహపు కేంద్రాలను, గెరిల్లా స్థావరాలను పాకిస్తాన్ నెలకొల్పినట్లు ఇక్కడికి చేరుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఈ స్థావరాలలోను, కేంద్రాలలోను పాకిస్తాన్ అదనపు సాయుధ బలాలు పని చేస్తున్నట్లు, వీరికి చైనా నిపుణులు శిక్షణ ఇవ్వడానికి వస్తున్నట్లు గూడా తెలియవస్తున్నది.

పాకిస్తాన్ సైనికాధికారులు ఈ అదనపు బలాలతో గెరిల్లా యుద్ధం సాగించే విధిత్వం నిరుడు ఏర్పాటు చేశారు. ఈ అదనపు సైన్యంలో మామూలు సైనిక దుస్తులను ధరించుక పోయినా, తక్కిన అన్ని విధాలుగాను పాకిస్తాన్ సైనికులతో సమాన స్థాయిలో కల్పి ఉంచబడుతున్నది. వీరికి మామూలు సైన్యానికి ఇస్తున్నట్లే జీతాలు రేషన్‌లు, ఇంకా ఇతర సౌకర్యాలు అన్నీ సమకూర్చి బడుతున్నాయి.

గెరిల్లా విధ్వంసక మరియు శిక్షణ ఇవ్వవలసిందిగా పాకిస్తాన్ అడిగినదే తడవుగా చైనా అంగీకరించిందని, ఇక చైనా నిపుణులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని తమ చేతుల్లోకి తెచ్చుకోగలరని తెలియవస్తున్నది.

ఇంతవరకు అమెరికా నిపుణులు ఈ శిక్షణను ఇస్తూ ఉండేవారు.

భారత దేశం ఉత్తర సరిహద్దులలో చైనా సేనల సమీకరణం దృష్ట్యా, పాకిస్తాన్ ఈ చర్యలు ఉపద్రవకరమైనవిగా ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

మన సరిహద్దుల్లో చైనా చర్యలను ఆసరాగా తీసుకొని, పాకిస్తాన్ తాలూకు ఈ గెరిల్లా దళాలు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం మీద దెబ్బ తీయవచ్చునని, ఈ మధ్య పాకిస్తాన్ అట్టి చర్యలు కాశ్మీర్‌లో అధికం కావడం ఇక్కడ గమనించదగిన విశేషమని పరిశీలకులు పేర్కొంటున్నారు.

స్వాతంత్ర్యం వచ్చింది మనకేమని అనుకోకండి

సర్వశక్తులూ దానిని రక్షించుకోండి

చక్కెర కొఱతపై శాసనసభలో చర్చ

హైదరాబాదు, జులై 29 : జులై 31 వ తేదీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ శాసన సభలో చక్కెర కొఱత, ధరలపెరుగుదల గూర్చి రెండు గంటలసేపు చర్చ జరుగుతు దని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు ప్రకటించారు.

మద్రాస్ ముఖ్యమంత్రి మౌనం

హైద్రాబాదు, జూలై 29 : మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ ఇవ్వాళ బేగంపేటనుంచి విమానాశ్రయంలో మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

ప్రధానమంత్రితో రెండురోజుల సంభాషణ విశేషాన్నిగూర్చి అడగ్గా, పత్రికలకు చెప్పదగిన దేమీ లేదని శ్రీ కామరాజనాడార్ అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవిని మిమ్మల్ని స్వీకరించమన్నారా అని అడుగగా, మద్రాసు ముఖ్యమంత్రి అదేమీ లేదన్నారు.

కైరో-టోక్యోమార్గంలో విమానయానాలు రద్దు

అరబ్ విమానసంస్థ నిర్ణయం

ఇప్పటికి ఐదుశవాలు లభ్యం: ప్రమాదంపై భారత ప్రభుత్వ విచారణ

కైరో, జులై 29 : ఒక్క సంవత్సరంలో రెండవ సారిగా నిన్నరాత్రి మళ్ళీ ఒక కామెట్ విమానం కూలిపోయిన దరిమిలా కైరో-టోక్యోమార్గంలో తన విమానాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని యునైటెడ్ అరబ్ ఎయిర్‌లైన్స్ సంస్థ నిర్ణయించుకున్నదని పశ్చిమాసియా వార్తాసంస్థ తెలియజేసింది.

ఆ సంస్థ డైరెక్టర్ల మండలి అధ్యక్షుడు శ్రీ హసన్ మహమ్మద్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. తమ సిబ్బందిని కైరోకు తిరిగి రావలసిందని కోరినట్లుగాకూడా ఆయన తెల్పారు.

గత సంవత్సరం జులై 19 వ తేదీన యునైటెడ్ అరబ్ ఎయిర్‌లైన్స్ సంస్థకు చెందిన వేరొక కామెట్ విమానం తుపానులో చిక్కుకుని బాగ్‌దాద్ సమీపాన అరణ్యంలో కూలిపోయింది.

ఐదుశవాలు దొరికిన వైనం

లండన్, జులై 29 : కాంతాబుల్ విమానాశ్రయానికి వాయువ్యంగా వంద మైళ్లు దూరాన యునైటెడ్ అరబ్ ఎయిర్‌లైన్స్ కామెట్ విమానం నిన్న తెల్లవారుజామున కూలిపోయిన సముద్ర ప్రాంతంలో నేటిఉదయం గం॥ 8 లకు ఐదు శవాలు కనిపించాయి.

విమానాశ్రయం అధికారులు ఈ సమాచారం అందజేస్తూ, విమానశిథిలాలను వెతుకుతున్న భారత నౌకాదళం నౌకను అక్కడకు వెళ్లి, ఆ శవాలను తీసుకురావలసిందిగా కోరినట్లు కూడా తెల్పారు.

విమాన శిథిలాలకోసం కొనసాగిస్తున్న అన్వేషణను నిన్నసాయంత్రం ప్రొద్దుపోయాక విరమించారు. నేటిఉదయం ఆ అన్వేషణ తిరిగి ప్రారంభమైంది.

ప్రమాదంపాలైన విమానంలో సిబ్బందితో సహా మొత్తం 62 మంది ఉన్నారు.

అన్వేషణలో పాల్గొంటున్న భారత నౌకాబలం ఫ్రిగేట్లు "కావేరి", "తీర్", నిన్నరాత్రి సుమారు 10 గంటలకు తమ అన్వేషణ విరమించి స్థావరానికి తిరిగి వచ్చాయి. భారత నౌకాదళబలానికి చెందిన ఒకవిమానం, మరి కొన్ని పౌరవిమానాలు కూడా అన్వేషణ సాగించాయి. సముద్రం సంక్షుభితంగాఉంది.

ప్రమాదం నుంచి తప్పించుకుని బయట పడినవారంటూ ఉదకపోవచ్చునని నౌకాబలం ఉన్నతాధికారి ఒకరు అన్నారు.

విమానం కూలిపోయిన ప్రాంతంలో అన్వే

(5 వ పేజీ చూడుడు)

కొత్తగూడెంలో భారీ పరిశ్రమ స్థాపన

సుబ్రహ్మణ్యంఆలోచన: నెలరోజుల్లో ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, జూలై 29 :

కేంద్ర భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కొత్తగూడెము బొగ్గుగనులను చూచివచ్చిన అనంతరము కొత్తగూడెములో ఒక భారీపరిశ్రమస్థాపనగూర్చి ఆలోచిస్తున్నారని, ఆ ఆలోచన నిర్ణయము ఒక నెలలోగా బయటపడగలదని తెలుస్తున్నది.

రాష్ట్రకాంగ్రెస్ వ్యవహారాలు :

సభ్యత్వం జాబితాల్లో అక్రమాలపై దర్యాప్తు

అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి పనుపున రాజధానికి బన్సీలాల్ రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జులై 29 :

అఖిలభారత కాంగ్రెసు సంఘంవారిచే రాష్ట్రకాంగ్రెసు సభ్యత్వ జాబితాలపై ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలకసంఘం చేసిన నిర్ణయాలపై వచ్చిన ఫిర్యాదుల విచారించడానికి నియమించబడిన పంజాబ్‌నుంచి రాజ్యసభకు ఎన్నికైన శ్రీ బన్సీలాల్ ఇవ్వాళ ఢిల్లీనుంచి విమానంలో హైదరాబాదు వచ్చారు.

"సభ్యత్వంలోని అక్రమాల గూర్చి అఖిలభారత కాంగ్రెసుకు ప్రదేశ్ పరిశీలక సంఘ నిర్ణయాలపై వచ్చిన అప్పీళ్ళను విచారించడానికి వచ్చాను. నేను వాటి విచారణ జరుపుతాను. నేను వచ్చిన పని అయ్యేవరకు ఇక్కడ ఉంటాను" అని శ్రీ బన్సీలాల్ ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు.

పరిశీలక సంఘంవారు చేసిన నిర్ణయాలపై అప్పీళ్ళకు నిబంధనల వదనురించే అవకాశమే లేదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు తెలిపిన దానిపై మీరు ఏమి చెబుతారని శ్రీ బన్సీలాల్‌ను అడుగగా, 'ఆ వివరాల సంగతి నాకు తెలియదు. అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చంద్రికీ ఆదేశాన్నమనుసరించి నేను అప్పీళ్ళను విచారించడానికి వచ్చాను. ఆ రాష్ట్ర విషయాల చర్చతో నాకు పని లేదు' అని శ్రీ బన్సీలాల్ అన్నారు.

అభిజ్ఞవర్గాల వ్యాఖ్యానం

ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలక సంఘంవారు చేసిన నిర్ణయాలలో తీవ్ర అక్రమాలు ఉన్నప్పుడు అఖిల భారత కాంగ్రెసు వాటి విచారణ జరుపవచ్చునని ఉన్న నిబంధన ననుసరించి అఖిల భారత కాంగ్రెసు ప్రతినిధి వచ్చాడని అభిజ్ఞ వర్గాలు చెబుతున్నారు. శ్రీ బన్సీలాల్ ఇవ్వాళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, కార్యదర్శులు శ్రీ పెమ్మరాజు వెంకటరావు, శ్రీ జె. చొక్కారావు ప్రభృతులను కలుసుకున్నారు.

మాజీ మంత్రులు శ్రీ వల్లూరి బసవరాజు, శ్రీ పీడతల రంగారెడ్డి, శ్రీ కొండా లక్ష్మన్ ఇవ్వాళ శ్రీ బన్సీలాల్‌ను కలుసుకొని ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలక సంఘం చేసిన నిర్ణయాలలోగల అక్రమాలను సభ్యత్వం ముసుగు విషయాలను గూర్చి చెప్పవలసినట్లు తెలుస్తున్నది.

గుంటూరు జిల్లాలో జిల్లా కాంగ్రెసు కార్యదర్శికాని వారిని కార్యదర్శిగా అక్రమంగా ప్రకటించి చేర్పించిన 1,12,000 వేల సభ్యత్వాన్ని కొట్టి పారెయ్యాలని జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ అఖిల భారత కాంగ్రెసుకు ఫిర్యాదు పంపి, ఇవ్వాళ శ్రీ బన్సీలాల్‌కు నివేదించారు. కర్నూలుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య జిల్లాలో 27 వేలు సభ్యత్వం సరిగా వున్నకాలు లేక డబ్బు ఇవ్వక చేర్పించబడిందని, దానిని కొట్టి వేయవలెనని శ్రీ బన్సీలాల్‌కు విన్నవించారట. మెదక్‌జిల్లా గజవెల్లి తాలూకా 3817 సభ్యత్వంలో 59 క్రియాశీలక సభ్యత్వంలోను జరిగిన అక్రమాల గూర్చి జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నరసింహారావు అఖిల భారత కాంగ్రెసు ప్రతినిధికి విన్నవించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాథమిక కాంగ్రెసు సభ్యత్వం క్రియాశీలక సభ్యత్వమును గూర్చి వచ్చిన ఫిర్యాదులగూర్చి ఉభయ వర్గాలవారు శ్రీ బన్సీలాల్‌కు తమతమ వాదనలను విన్నవిస్తున్నారు. హైదరాబాద్ జిల్లాలో పదివేల సభ్యత్వాన్ని అన్యాయంగా కొట్టివేశారని, ఆ సభ్యత్వాన్ని చేర్చుకోవాలని మరి కొందరు ప్రతినిధులు శ్రీ బన్సీలాల్‌కు విన్నవించారు.

అదిలాబాదు జిల్లాలో అక్రమంగా శ్రీ సుధాకర్, శ్రీ మాధవరెడ్డి సభ్యత్వాలను కొట్టి వేసిన సంగతి సరిచేయాలని కొందరు మనవి చేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన అక్రమాల గూర్చి ఇతర జిల్లాలలో జరిగిన అక్రమాల గూర్చి ఆ యా జిల్లాలవారు శ్రీ బన్సీలాల్‌కు విన్నవించారు.

శ్రీ బన్సీలాల్ ఉభయ పక్షాల వాదనలను సావధానంగా వింటున్నారు.

రాష్ట్ర కాంగ్రెసులోని ప్రత్యర్థివర్గం పక్షాన శ్రీయుతులు వల్లూరి బసవరాజు, పీడతల రంగారెడ్డి, కొండాలక్ష్మన్ బాపూజీ, ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూను నిన్న రాష్ట్రపతి నిలయంలో దర్శించి అధికారంలోఉన్న కాంగ్రెసు స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలు జరుగకుండా ఏ విధంగా విఘ్నాలేర్పడుతున్నదీ ప్రత్యర్థి వర్గాన్ని ఎల్లా తృణీకరిస్తున్నదీ దాదాపు అరగంటసేపు వివరించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది.

తాము నిజాం పర్మానా వల్లగాని, ఢిల్లీలోని ఏ నాయకుల చలవవల్లగాని మళ్ళీ ముఖ్యమంత్రిగా రాలేదని, మాదుస్తర కోట్ల ఆంధ్రుల ప్రేమానురాగాలపై వచ్చి వారి బలముపైనే ముఖ్యమంత్రిగా ఉన్నామని ముఖ్యమంత్రి స్వర్ణోత్సవ సభలో చేసిన ప్రసంగం ప్రధాన మంత్రి దృష్టికి తేబడినట్లు అభిజ్ఞ వర్గాలవారు చెబుతున్నారు. ప్రధాన మంత్రి ప్రత్యర్థి వర్గ నాయకులు చెప్పిన మాటలను సావధాన చిత్తంతో విన్నట్లు చెబుతున్నారు.

వ్యవసాయోత్పత్తికి విశ్వవిద్యాలయస్థాయిలో కృషి

బిల్లుపై జాయింటు సెలెక్టుకమిటీ సిఫార్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29 : ఉద్యానవనం పెంపకం, అటవీ సంపదకూడా "వ్యవసాయం"పదనిర్వచన క్రిందకు వచ్చేరీతిగా తగు మార్పులు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ బిల్లు జాయింటు సెలెక్ట్ కమిటీ సిఫారసు చేసింది.

నేడు శాసన సభ వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బంగారిరెడ్డి తీర్మానం అనుసరించి సెలెక్టు కమిటీ నివేదికను ప్రాంతంలో కమిటీకి సంపారు. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు అధ్యక్షస్థానం వహించారు.

జాయింటు కమిటీవారు బిల్లులో కొద్ది మార్పులు చేశారు. నాల్గవ క్లాజులో "వ్యవసాయోత్పత్తి" అనే పదం చేర్చారు. కళాశాల లక్ష్యం కూడా వ్యవసాయోత్పత్తి అయిఉండాలనే సంకల్పంతో ఈ మార్పు గావించారు.

రాష్ట్రంలో ముఖ్యంగా పల్లె ప్రాంత ప్రజలకు వ్యవసాయ విద్య గరపడం, వ్యవసాయ రంగంలోను, వ్యవసాయోత్పత్తిలోను పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు కొనసాగించడం విశ్వవిద్యాలయ లక్ష్యమని ఈ మార్పువల్ల విశదమవుతుంది

విశ్వ విద్యాలయ ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరిస్తే ఉపాధ్యక్షుని అధ్యక్షుడు (ఛాన్సిలర్) తొలగించేందుకు 11 వ క్లాజులో ఒక నిబంధనను జాయింటు సెలెక్ట్ కమిటీ సిఫారసు చేసింది.

విశ్వవిద్యాలయానికి సంబంధించిన వ్యవసాయ పరిశోధనకేంద్రాలను శాశ్వతంగా గాని, తాత్కాలికంగాగాని ప్రభుత్వం అనుమతిపై మూసివేసేందుకు మరొక నిబంధనను కూడా చేర్చారు.

గ్రామీణప్రాంతాలలో ప్రస్తుతం పట్టా భూమిలో ఇబ్బందులుపోక రెండింటికీ కలిపి సమ్మ విధిస్తున్నారని, ఈ బిల్లు ఆమోదిస్తే పట్టా భూములపై మూడవపన్ను పడుతుందని కనుక అది అవసరమని, పేద ప్రజలకు హానికరమని శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ మల్లు సుబ్బారెడ్డి సూచించారు.

ప్రతిపక్షాల తరఫు చర్చను ముగిస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక్క గ్రామీణ ప్రాంతంపై పన్నుల భారం పడుతుందని, పట్టణవాసులను స్వేచ్ఛగా వదలివేశారని, పొరపాటు అభిప్రాయం వున్నట్టు తోస్తోందన్నారు. విశాఖపట్టణం జిల్లాలో ఎకరానికి రు 64 పన్ను పడిందట. పురపాలక ప్రాంతాలలో అద్దె విలువపై గాక పెట్టుబడుల విలువ ప్రాతిపదికగా పన్ను విధిస్తున్న సంగతి గురించాలని కోరారు. భారీ లాభాలు గడించేవారిపై ఎక్కువగా పన్నులు విధించినా ఫరవాలేదని, కాని పేదకంటియుడుమామనులపై భారంవుంచడం దారుణమనిసూచించారు.

భారత ప్రభుత్వ బిలియనీర్లు

కోరినదానికన్నా ఎక్కువే లభ్యం

బొంబాయి, జులై 29 : క్రితం వారం భారత ప్రభుత్వం సేకరి చదరచిట్టు ప్రకటించిన రెండు బిలియనీర్ల సుమారు 226 కోట్లు 17 లక్షలు లభించింది. రిజర్వు బ్యాంకు నేడు వెల్లడించింది.

భారత ప్రభుత్వం కోరిన రెండు బిలియనీర్ల మొత్తం 225 కోట్లు. 1969 కి తిరిగి చెల్లించే 4% బిలియనీర్కి 117 కోట్లు 1973 కి తిరిగి చెల్లించే 4½% బిలియనీర్కి 109 కోట్లు లభించింది.

శిక్షణ పనూష్టు: ఒంగోలుకు ప్రథమస్థానం

ఒంగోలు, జులై 29. 1372 పనిదినాలు కావలసిన రు 21 లక్షల మొత్తానికి, జూపాడు బంగ్లా (శ్రీ ఎం. వి. సుబ్బయ్య కృషిల్లో దాదాపు రు 20 లక్షలు వసూలయినది.

శిక్షణ పనూలు కడపలో జిల్లాలో ఒంగోలు ప్రథమస్థానము వహించిందని తలిసింది.

(స్వ. వి.)

అద్దెలు

సత్యగృహ, 155, లాయిడ్స్‌రోడ్, మద్రాసు అగస్టు 21, 22, 23 తేదీలలో వివాహములు లేక ఇతర శుభకార్యములకు లభించును. వివరములకు : ఫోన్ నెం. 71204 లేక 41214.

టెండరు నోటీసు

అనంతపురం మునిసిపాలిటీకి చెందిన వ్యవసాయమునకు తగిన 2109, 2110 సర్వే నెంబరు గల తరి భూములు గుత్తకిచ్చుటకు గాను 9-8-1963 తేది సాయంత్రము 4 గంటలకు సీలు వేసిన టెండర్లు మునిసిపల్ ఆఫీసులో కమీషనరుగారిచేఅంగీకరించబడును. ప్రతి టెండరుమ్నూ రూ. 200/-ధరావత్తుతో పంపవలెను. తదితర విషయములు మునిసిపల్ ఆఫీసు పనివేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం) యస్. పి. రంగనాయకులు,
మునిసిపల్ కమీషనరు, అనంతపురం.

టెండరు నోటీసు

నంద్యాల మునిసిపాలిటీ

జి. ఐ. పైపులు, వీల్ వాల్యులు ఎగ్జిరాలు నన్నయి చేయుటకు సీలు వేసిన టెండర్లను ఈ క్రింది నంతకముదారుచే 10-8-63 తేది సా॥ 5 గంటల వరకు అందుకొనబడును. పై టెండరు నన్నయిల విలువ రు 1580. టెండరు ఫారము మరియు టెండరు యొక్క పూర్తి వివరములు కావలసినవారు ఈ ఆఫీసు టండి ఫారము ఖరీదు క్రింద ముసిపిల్ ఖజానాలో రు. 1-02 చెల్లించి పొందవచ్చును.

(సం) ఆర్. గోపాలకృష్ణయ్య,
మునిసిపల్ కమీషనరు,
నంద్యాల, కర్నూలు జిల్లా.

సంగీత వాద్యములు తయారుచేయుటలో శిక్షణ

సంగీత వాద్యములు తయారు చేయుటకై నడుపబడుచున్న ఒక యేడాది శిక్షణ కోర్సునందు ప్రవేశము పొందుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి. వాద్యయంత్రములు, వాని విడిభాగములు, ఉపకరణములు, తయారు చేయుటలోను, మరమత్తు చేయుటలోను శిక్షణ ఇవ్వబడును. ఈ వాద్యములు తయారుచేయు విధానమునై శిక్షణలు, మరియు ఆ వాద్యయంత్రములో నేదేని ఒకటి లేక రెంటిపై పాడుటకు గాని లేక వాయించుటకు గాని నేర్పబడును.

ఈ కోర్సు 1963 అగస్టు 16 వ తేదీనుండి ప్రారంభమగును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు నెలకు రు. 40/- స్టయిఫండు ఇవ్వబడును. అభ్యర్థులు యింటర్వ్యూ అయిన తరువాత శిక్షణలో చేరవలెను.

దరఖాస్తులో (ఎ) దరఖాస్తుదారుని పేరు (బి) నివాస చిరునామా (సి) పుట్టిన తేది, స్థలము (డి) విద్యార్హతలు (ఇ) సంగీతములో పొందిన అర్హతలు మరియు (ఎఫ్) సంగీత వాద్యముల మరమత్తులు, తయారుచేయుటగాని, లేక వడ్రంగమువంటగాని రోజుల అనుభవమున్న ఆ వివరములు, వీటితో 1963 అగస్టు 5 వ తేదీ వాటికి ఖరీ క్రింది అడ్రస్సునకు చేరునట్లు పంపవలెను.

ది డైరెక్టర్,
డెవలప్‌మెంట్ సెంటర్ ఫర్ మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్సు,
సంగీత వాద్యాలయ, అడ్డాకులై హాల్, మద్రాసు-1.

ఆల్ ఇండియా హాండిక్రాఫ్ట్స్ బోరు జారీ చేసినది.

DA 63/176

క్రీడారంగం

ఫ్రెంచి టోర్నమెంట్‌లో కృష్ణన్‌కు డేవిస్‌కప్

డేవిల్లే (ఫ్రాన్సు), జులై 28: నేడిక్కడ డేవిల్లే అంతర్జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల ఫైనల్సులో భారత మేటి ఆటగాడు ఆర్. కృష్ణన్, ఫ్రెంచి ఆటగాడు పి. డార్మన్‌ను 7-9, 6-4, 7-5, 6-2 గేములలో ఓడించివేశారు.

కెనడాపై మెక్సికో విజయం డేవిస్‌కప్ టెన్నిస్‌లో

వాంకోవర్, జులై 28: క్రితం సారి డేవిస్ కప్ పోటీలో ద్వితీయస్థాన మలంకరించిన మెక్సికో నిన్నటికిక్కడ, ఈ సంవత్సరపు పోటీలో కెనడాను ఓడించింది. ఇప్పటికి మూడు మ్యాచీలు జరుగగా అన్నింటిలోను మెక్సికోయే గెలుపొందింది. మిగిలిన రెండు మ్యాచీలిలో నిమిత్తం లేకుండానే మెక్సికో గెలుపొందినట్లు.

వానూనా, పాంపాక్స్‌లు మెక్సికోకు ప్రాతిధ్యం వహిస్తున్నారు.

ఒక డేవిస్‌కప్ అమెరికన్ మండలం రెండవ రౌండ్‌లో మెక్సికో అమెరికాతో పోటీ చెయ్యవలసి వున్నది.

ఆగస్టు 15 వ తేదీనుంచి లాస్‌ఏంజిలెస్‌లో ఈ పోటీ జరుగుతుంది.

ఆంధ్ర : ఇ. ఎమ్. ఇ. ఫుట్‌బాల్ మ్యాచి "డ్రా" మద్రాసు పోటీలో చెరిరెండు గోలులు

మద్రాసు, జులై 28: నేడిక్కడ మద్రాసు ఫుట్‌బాల్ అసోసియేషన్ షీల్డు టోర్నమెంటు సెమిఫైనలులో హైదరాబాద్ టీము ఆంధ్ర ఫుట్‌బాల్ అసోసియేషన్, సికిందరాబాద్‌జట్టు ఇ. ఎమ్. ఇ. సెంటర్ సమ్రజ్జు అయినవి. రెండుజట్లూ చెరి రెండుగోలులు చేసినవి.

ఆట ప్రారంభమైన మొదటి పావుగంటలో రెండు గోలులుకొట్టి దరిమిలా విరామంవరకు సర్వాధిక్యత వహించిన ఇ. ఎమ్. ఇని ద్వితీయార్థంలో హైద్రాబాద్ టీమువారు నిలిపివేసి మొదటి పది నిమిషాలలోనే రెండు గోలలు కొట్టారు. (2-2). ఇక అప్పటినుంచి ఇ. ఎమ్. ఇ. వారు తనకు గోలుకాకుండా చూసుకోడానికే కాలమంతా శక్తిఅంతా వినియోగించవలసి వచ్చింది.

రెండు టీముల ఆటగాళ్ల పేర్లివి:

ఇ. ఎమ్. ఇ. సెంటర్, సికిందరాబాద్: హెన్రీ, (తిలోక్‌సింగ్, రెజెల్లో, వెన్సెంట్ పాల్, దొర్లెసింగమ్, ముంతాజ్ హుసేన్, శ్రీనివాసన్, రామస్వామి, విలియమ్స్, ధనపాల్, జయరామ్.

ఆంధ్ర: నరీం, కిషన్‌లాల్, కలీమ్, నంబూన్, పాలే, అబ్దుల్, జఫర్, శుభాన్, యూనస్‌ఖాన్, జల్బీకర్, యూనస్.

గ్రామసహాయకుల శిక్షణ

కొడంగల్; జులై 29: రాపులపల్లిలో ఈ నెల 24 వ గ్రామసహాయకుల శిక్షణ శిబిరానికి కలెక్టర్ శ్రీ గులామ్‌దస్తగిరి ఖురేషి ప్రారంభోత్సవంచేస్తూ, తమ పొందిన గ్రామ ప్రజలు అన్నివృత్తులలో అభివృద్ధి శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని ఉద్బోధించారు.

కొడంగల్ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసరెడ్డి, డివ్యూటీ కలెక్టరు శ్రీ వేంకటేశ్వరరావు, బి. డి. ఓ. శ్రీ ఎం. వి. శేషగిరిరావు ఉపన్యసించారు. శ్రీ వంజీవ రెడ్డి (ఎస్. ఇ. ఓ.) వందన సమర్పణ చేశారు.

కలెక్టరు శ్రీ ఖురేషి కొడంగల్ పంచాయతీ సమితి ప్రాంతంలో పర్యటించారు.

దుకాణోద్యోగుల రక్షణకు చట్టబద్ధమైన ఏర్పాట్లు

వరంగల్లులో జరిగిన రాష్ట్రసభలో విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

వరంగలు, జులై 22: ఆంధ్రప్రదేశ్ దుకాణోద్యోగుల సంఘాల సమ్మాన్య ప్రత్యేక సర్వ సభ్య సమావేశం నిన్న ఇక్కడ జరిగినప్పుడు రాష్ట్రాని కంతకూ వర్తించే సమగ్ర శాసనాన్ని ప్రభుత్వం త్వరలో తేవాలనీ ఏకగ్రీవంగా తీర్మానించారు. 10 లక్షలమంది వున్న గుమస్తాలకు శాసన పరిషత్తులో, మార్కెట్టు సంఘాలలో ప్రాతినిధ్యం కావాలని కూడా కోరినారు.

మహాసభలకు సమ్మాన్య అధ్యక్షులు శ్రీ కె. కిషోర్ దత్తు అధ్యక్షత వహించారు. శ్రీ పరిమళ సర్వయ్య ప్రారంభించారు. సమ్మాన్య ఉపాధ్యక్షులు శ్రీ ఆరువంకొమురయ్య స్వాగతోపన్యాసం గుమస్తా చట్టం సక్రమంగా అమలు పరచాలనీ, ప్రభుత్వ భీమా పథకం, తదితర సౌకర్యాలు గుమస్తాలకు కల్పించబడాలని "గుమస్తా" పత్రికను ప్రారంభించాలని అన్నారు.

శ్రీ సర్వయ్య తమ ప్రారంభోపన్యాసంలో ప్రభుత్వోద్యోగులకు వర్తించే ప్రతి సౌకర్యం గుమస్తాలకు లభ్య పడా లన్నారు.

సమ్మాన్య ప్రధాన కార్యదర్శి శ్రీ వాసుదేవ్ ప్రసంగిస్తూ, ప్రదేశ్ అవతరించి ఆరు సంవత్సరాలైనా సమగ్ర శాసనం లేనందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు డా. టి. యస్ మూర్తిగారు ప్రసంగిస్తూ, ఆర్థిక స్తోమత పెరగటానికి వీలుగా సహకార వ్యాపారమును గుమస్తాలు కొనసాగించటం బాగుంటుం దన్నారు.

వరంగల్ మార్కెటు సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. మృత్యుంజయలింగంగారు ప్రసంగిస్తూ, రోజూ 8 గంటలు మాత్రమే పని చేసి, వారానికి రెండు రోజులు కూడా విశ్రాంతి తీసుకొనే క్యాపిటలిస్టు, కమ్యూనిస్టు దేశాలు కూడా ఉన్నాయనీ, అయితే అంతటి స్థాయికి ఇంకా మన దేశం అభివృద్ధి కావలసి వున్న దన్నారు. ఆత్యయిక పరిస్థితి కారణంగా నిర్ణీత సమయం కన్న, ఎక్కువ కాలం పని చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మార్కెటు అధ్యక్షులుగా తాము గుమస్తాల కష్ట నిష్టూరాలను న్యాయంగా పరిష్కరించటానికే ప్రయత్నిస్తామన్నారు. సమ్మాన్య తీర్మానాలన్నీ బాగున్నా యన్నారు. శాసన సభ్యుడు శ్రీ భండారు నాగభూషణ రావుగారు మాట్లాడుతూ, వివిధ కార్మిక రంగాలలో ఏర్పడివున్న ఇబ్బందులను సమీక్షించారు. ఉన్న చట్టంలోని లోపాలు, వాటి అమలులో కల్గుతున్న ఇబ్బందులు, తగాదాలు తున్నదో వివరించారు. శాసనసభ్యుగా గుమస్తాలకు ఎంత ఇబ్బంది కలుగు సత్వరం తెమలక ఏర్పడితే పరిష్కరించే కోరుబాలు దూరంగా ఉంచటం వల్లనూ, వాయిదాలు అమితంగా వేయబడుతూ ఉండటం వల్లనూ సమస్యలు స్తాం ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు కొయ శక్తులా కష్టిస్తా మన్నారు.

పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అడువాల సత్యనారాయణగారు ప్రసంగంలో కార్మికులు—గుమస్తాలూ అంటూ వేర్వేరుగా గాక, శ్రమ జీవులందరికీ వర్తించే ఒకే ఒక చట్టం కావాలన్నారు. అందరినీ సంతోష పరచాల వైఖరివల్ల కార్మిక సంక్షేమ బోర్డు నిష్ప్రయోజనం అయిం దన్నారు. వేర్వేరు రాజకీయ పక్షాల అధ్వర్యంలో ఏర్పడే యూనియనులవల్ల సమైక్యత సిద్ధించటం లే దన్నారు.

చట్టాలు తయారు చేయటానికీ, వాటిని ఆమోదించి అమలుకు తేవటానికీ చట్టు తున్న దీర్ఘకాల వ్యవధి సహింపరానిదిగా ఉండటంవల్లనూ, చట్టాలు అసమగ్రంగా ఉండటంవల్లనూ, పాతకాలం నాటివి కావటం వల్లనూ కాలానుగుణ్యంగా లేక ఎంతటి ఇబ్బందిని కల్గిస్తున్నాయో వివరిస్తూ, ఉదాహరణకు రవాణా చట్టాన్ని పేర్కొన్నారు. ఏ లక్ష్యంతో చట్టాలు చేయబడుతున్నాయో, ఆ లక్ష్యమే చట్టాలు అమలు జరగటంలో నమ్ము అయిపోతున్నదని వివరిస్తూ, ఉదాహరణకు రక్షిత కౌల్దారీ చట్టం వగైరాలను పేర్కొన్నారు.

శ్రీయుతులు మరవమాళి, మహేంద్ర శాస్త్రి, దాసి వెంకటేశం, వెంకట్రానారాయణగార్లు ప్రసంగించిన తర్వాత అధ్యక్షుల తొలి పలుకులూ, కార్యదర్శి ధన్యవాద సమర్పణతో సభలు సమాప్తమైనాయి.

స్థానిక దుర్గేశ్వరాలయంలో జరిగిన సర్వ ప్రతినిధుల సభలో ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించ బడ్డాయి.

"వీలైనంత త్వరలో రాష్ట్ర దుకాణోద్యోగుల సమగ్ర శాసనాన్ని అమలుకుతెచ్చి రాష్ట్రంలోనివది లక్షల గుమస్తాలకు వర్తింప చేయాలి. మద్రాసులోవలె "అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్"ను నియమించే అవకాశం చట్టంలో కలిగించి తగాదాలను తక్షణం పరిష్కరించే ఏర్పాటు చేయాలి. 1948 సం. కనీస వేతనాల చట్టం ద్వారా రక్షణ పొందని తక్కువ వేతనాలుగల పది లక్షల మంది దుకాణోద్యోగులకు కనీస వేతనాల నిర్ణయించే కొరకు కమిటీ వేయాలి. రాష్ట్ర కార్మిక సలహా మండలిలో గుమస్తాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి. నిర్బంధ పొదుపు డిపాజిట్ల పథకాన్ని కచ్చితంగా గుమస్తాలకు అమలు పరచాలి. ఎవరైనా వ్యతిరేకించే వారుంటే ప్రభుత్వానికి సమ్మాన్య ఈ విషయంలో సహకరించాలి. హైద్రాబాద్—గుంటూరులలో వేరు వేరు ప్రొసీడింగ్ ఆఫీసర్లను నియమించి, వీలైనన్ను బ్లాన్ మేజిస్ట్రేటులుగా 1936 సం. వేతనాల చెల్లింపు చట్టం క్రింద వచ్చే క్లెయిములను విచారించి పరిష్కరించే ఏర్పాటు చేయాలి. యూనియన్లు దాఖలు చేయవలసిన వార్షిక వివరికలు వగైరా వారికి సులభగ్రాహ్యం అయ్యేటట్లు సంస్కరించాలి. 1926 సం. ట్రేడ్ యూనియన్ల చట్టంక్రింద రిజిస్టరయ్యే యూనియన్లకు నిబంధనల వర్తింపు ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వంవారి 1947 సం. పారిశ్రామిక వివాదాల చట్టం సెక్షన్ 2(క) మరియు అటువంటి ఇతర సెక్షనులను వ్యక్తికి కూడా వర్తింపచేసి, రక్షణ కల్పించాలి.

రాష్ట్ర సహకార సంఘాల శాసనంలో వేతనాలు పొందినారనే నెపంతో సహకార సంస్థలలో భాగస్వాములుగా చేరకుండా నిషేధించటం, లేదా నిరాకరించటంవంటి అడ్డంకులు ఎవరు కల్పించినా, ఆ శాసనంలో ఇటువంటి క్లాజు రాకుండా సమ్మాన్య జనరల్ కౌన్సిల్ చూడాలి. రాష్ట్ర శాసన పరిషత్తులో నామినేషన్ ద్వారా గుమస్తాలకు ప్రాతినిధ్యం కల్పించబడాలి. మార్కెటు సంఘాలలో గుమస్తాల ప్రతినిధి సభ్యత్వం ఇవ్వాలి.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జులై 29

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. సన్నబియ్యం	64/80
2. దొడ్డుబియ్యం	50/53
3. అక్కులబియ్యం	53/58
4. నంబరు 19 బియ్యం	52/58
5. గొట్టిబియ్యం	45/46
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే.బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	64/66
10. ఢిల్లీ ఖోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	39/44
12. చాప్తీ జొన్నలు	29/38
13. పచ్చ జొన్నలు	34.50/36
14. పసుపు	142/148
15. కందులు	60/66
16. ఎర్ర కందులు	52/62
17. పెసలు	40/44
18. మినుములు	52/56
19. శనగలు	
20. తవగలు	46/47
21. ఉలవలు	30/31
22. బెల్లము	80/95
23. మిరప	200/280
24. చింతపండు	40/70
25. ఉల్లిగడ్డ	23/28
26. గోధుమలు	60/65
27. ఎర్ర గోధుమలు	
28. ఖరీ గోధుమలు	53/55
29. కుసుమలు	44/47.50
30. మువ్వలు	80/95
31. ఇలాతి పలుకు చిన్నవి	75/81
32. ఇలాతి పప్పు పెద్దది	105/107
33. ఆముదాలు	55/59
34. నత్తి గింజలు	34.50/36.50
35. నూనె	18.00
36. పెద్ద కందిపప్పు	86/88
37. చిన్న కందిపప్పు	76/78
38. మినపప్పు	85/91
39. శనగ పప్పు	57/60
40. సిరిపెసర పప్పు	52/57
41. పెసరపప్పు	72/73
42. పంక పప్పు	47/48
43. ధనియాలు	55/70
44. ఇలాతికాయలు	60/70

వెండి మార్కెట్

హైదరాబాదు, జులై 29: నముద్రాల రాఘవులుగారి తండ్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధిఖాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 2.31
2. ,, 10 గ్రాములు	రు. 2.35

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జులై 29.

వెండి 1 కిలోగ్రాం	రు. 239.00
వెండి (చిల్లరధర) 10 గ్రా.	రు. 2.44

వేరుశెనగ నూనె

మద్రాసు కిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి

రు. 179-00

వేరుశెనగపిండి

(72 కిలో గ్రాముల బస్తా) 29-75

ఆముదం

(100 కిలోగ్రాం)

తిరువణ్ణామలై రు. 145.00

వేరుశనగ కాయలు

(మేలురకం వంట 80 కిలోగ్రాం)

బోల్డు	78—00
సుపీరియర్	79—00
ఎండుకాలపు వంట	76—00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్వీలన్ యం. యన్.	రు. 48—50
ఆరోవ్	రు. 47—50
రాజా	రు. 47—50

బ్రహ్మవిద్యాలయాలు: సాధుసంఘం విజ్ఞప్తి

రాజంపేట, జులై 28: శ్రీశైలం, తిరుపతి, అహోబిలము, భద్రాచలము మున్నగు పుణ్యక్షేత్రములలో బ్రహ్మవిద్యాలయాలు స్థాపించాలని, ఆందుకు రాష్ట్రప్రభుత్వము తగిన కృషి చేయాలని మొన్న యిక్కడ జరిగిన సాధుసంఘ సమావేశము తీర్మానించింది. సమావేశానికి స్వామిబ్రహ్మానందగిరిగారు అధ్యక్షత వహించారు. (పి. ఐ.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.20; సా॥ 9.]

బుధవారము, జూలై 31

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత: కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని ఆధిపట్లు నారాయణదాస్ కీర్తనలు 6-55 నూతన్ కార్యక్రమం 7-15 ప్రముఖులతాంతం 7-20 పి. కుప్పస్వామి: వయోలిన్ 7-45 శంకరంపురి సితార్ 8-15 దేశభక్తి పాటలు: పి. పద్మబృందం 8-30 ఎస్. ఎ. సుందరం వేణువు 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు దుర్యోధనుడు దుష్టుడు చర్చ 12-10 పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం: స్త్రీల కార్యక్రమము 1-30 శంకరరావు సితార్ 1-40 హిం. వా. 2-00 బి వెలె 2-10 ఉ. వా. 2-20 బి వెలె 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 కన్నడ పాఠశాలకు 7-15 ఆదాన్ ప్రదాన్: 7-30 బివెలె 8-00 నాటిక (మద్రాస్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 అన్నమాచార్యకృతులు నిలయ విద్వాంసులు 8-55 నేటి ముఖ్యాంశం 9-15 ఉ. వా. 9-30 ఆంగ్ల ప్రసంగం (ఢిల్లీనుండి రిలే) 9-45 (ఉర్దూ) నాటిక 10-15 శంకరరావు: సితార్ 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వెలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వెలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వెలె 12-10 లయ నిర్వాహణం 12-30 ఎ వెలె 2-00 వాతావరణ మానవ 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వెలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 పంచాయతీ నాటిక (విజయవాడనుండి రిలే) 8-00 ఎ వెలె 9-15 భారతదేశం చైనాభూతాం 9-25 నిరామ సంగీతం 9-30 ఎ వెలె 9-45 సంగీత కృతులు ఆలత్తూరు సోదరులు 10-30 ఎ వెలె 10-35 వాతావరణ మానవ, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి రిలే) 6-55 నూతన్ కార్యక్రమం 7-15 నేటి విశేషం 7-20 దేశభక్తి గీతాలు 7-30 కె. అక్కాజీరావు: వీణ 8-15 హైదరాబాద్ వెలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే) 12-10 భారతదేశం చైనాభూతం 12-20 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం ప్రసంగం 1-00 మహిళా సమాజం (హైద్రాబాద్‌నుండి రిలే) 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రత్యాన్నేనభసి సంస్కృతం, నాటిక 8-00 నాటిక (మద్రాస్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 ఫిల్మ్ సంగీతం 8-55 నేటి ముఖ్యాంశములు 9-15 భారతదేశం చైనాభూతం 9-30 ఆంగ్ల ప్రసంగం (ఢిల్లీనుండి రిలే) 9-45 లలిత్ సంగీతం. కె. ప్రియంవద 10-00 కె. అక్కాజీరావు: వీణ 10-35 వాతావరణ మానవ, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రాడల్‌గర్ 7-00 అరుళే వాక్కు: మత గ్రంథ పఠనము 7-05 వాద్య సంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 ఎమ్. ఎల్. వసంతకుమారి 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలకు స్త్రీలకు 1-00 పెణ్ణులగం (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ మానవ గీత మంజరి 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలకు 2-40 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 ఎ. నుండరేశన్ 6-05 ప్రాంతీయ శెయిరిగర్ 6-15 శెయిరి కురిప్పుగళ్ 6-20 గ్రామస్థులకు (తిరుచ్చి నుండి రిలే) 7-15 త. వా. 7-30 నూల్ మదిప్పుర్వై పుస్తక పరీక్ష 7-45 తమిళ నాటిక (తిరుచ్చినుండి రిలే) 8-00 ఎ. నుండరేశన్ 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 వాద్యసంగీతం 9-00 విమరాకృష్ణమూర్తి 9-30 తమిళదేశపు జానపద గేయాలు 9-45 తమిళ సాహిత్యోపన్యాసం అమృతానంద యోగి 10-30 వాతావరణ మానవ ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-40 ఆంగ్లమున వార్తలు 5-45 ఎ వెలె 7-15 వాద్యగోష్ఠి 7-30 మణి తిరువాసకం: తమిళ పాసకం 7-45 మెల్కొలి 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 2-30 ఎ వెలె 1-00 కదంబం 1-40 తిరువంబరి 2-00 భక్తిగీతం 2-10 ఎ వెలె 2-40 ప్రసార మాసి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాఠశాల సంగీతం 6-50 ఎ వెలె 6-20 వాతావరణ మానవ 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 నాటిక (తమిళం) 6-50 కదంబం 7-15 బృందగానం 7-30 సమకాలీన కృతులు 7-45 సంధ్యారతి ప్రసంగం జయోత్రం రుక్మిణీనాథ శాస్త్రి 8-00 తెలుగులో నాటిక 8-30 పి. ఆర్. మణిగోపాల్ వీణ 8-50 నేటి విశేషం 9-15 భారతదేశం—చైనాభూతం 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

బందరు ఉచిత వైద్యశాల

జలాల్ పేటలో ప్రారంభం

బందరు, జూలై 29: పేదలకు వైద్య సహాయంతోపాటు, వాళ్లు పారిశుభ్రత కూడా పాటించేట్లు చూడాలి. అని కృష్ణా జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ హెచ్. మృత్యుంజయరావు నిన్న ఉదయం జలాల్‌పేటలో "ఉచిత వైద్యశాలను" ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

స్థానిక రోటరీక్లబ్‌వారు పట్టణంలో వెనుకబడిన ప్రాంతాల పేదల సహాయార్థం ఈ ఉచిత వైద్యశాలను 1956 నుండి నిర్వహిస్తున్నారు. దీనిని నిన్న జలాల్‌పేటకు మార్చుచేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి అధ్యక్షతవహించారు. డా॥ సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రధాన అతిథిని సభవారికి పరిచయం చేశారు. డా॥ చింతకుర్తి సుబ్బారావు క్లబ్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను సమీక్షించారు. డా॥ హెచ్.ఎం. రావు రోగులకు వందల్లు పంచిపెట్టారు. ఉచితంగా పాల పంపిణీచేసే కార్యక్రమానికి జిల్లా జడ్జి శ్రీ బి. ఆర్. పట్టాభిరావు ప్రారంభోత్సవంచేశారు. శ్రీయుతులు పద్మి రంగారావు, కింగశెట్టి శ్రీధరం తురగా వెంకట్రావుగార్లు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ రెండుచింతల వెంకటనరసింహారావు వందనసమర్పణ చేశారు.

శ్రీ వై. శ్రీరామమూర్తి

వాల్తేరు, జూలై 29: అమెరికాలో 1963-64 సంవత్సరంలో చరిత్రలో ఉన్నత విద్యాధ్యయనానికిగాను స్మిత్‌మండ్ — ఫుల్‌బ్రైట్ స్కాలర్‌గా, భారత్‌లోని అమెరికా విద్యాసంస్థవారు శ్రీ వై. శ్రీ రామమూర్తిని పెలెక్టుచేశారు. శ్రీ శ్రీరామమూర్తి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చారిత్రాధ్యాపకులు

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

I వ గ్రేడ్ డ్రాఫ్ట్స్‌మెన్ కావలెను

ఉద్యోగములు తాత్కాలికము. కానీ శాశ్వతము కావచ్చును. అభ్యర్థులు ఇండియాలో ఎచ్చటనైనా పని చేయవలసియుండును. అర్హతలు: అభ్యర్థులు మెట్రిక్యులేట్లుగా వుండి, ఈ క్రింది ఇన్‌స్టిట్యూషనులలో దేనినుండి యైన 3 ఏండ్ల ఆర్కిటెక్చరల్ కోర్సునందు పరీక్ష అయివుండవలెను. (i) బరోడా, కళా భవన్ స్కూలు (ii) ఢిల్లీ, పాలిటెక్నిక్ (iii) సిబ్‌పూర్, బెంగాల్ ఇంజనీరింగ్ కళాశాల (iv) బరోడా యూనివర్శిటీ (v) బాంబే యూనివర్శిటీ (vi) కలకత్తా యూనివర్శిటీ (vii) ఢిల్లీ యూనివర్శిటీ (viii) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కరగ్‌పూర్ (ix) బొంబాయి ప్రభుత్వపు ఆర్కిటెక్చర్ ఇంటర్మీడియేటు పరీక్ష లేక (బి) వాల్తేరు గవర్నమెంటు ఇంజనీరింగ్ స్కూలులోని 4 ఏండ్ల ఆర్కిటెక్చరల్ కోర్సునందు పరీక్ష లేక (సి) ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి ఆర్కిటెక్చర్ నందు నేషనల్ ఇంటర్మీడియేటు పరీక్ష పూర్తి చేసియుండవలెను. వయస్సు: 18 మరియు 25 యేండ్లు మధ్య వుండవలెను. ప్రత్యేక సందర్భములలో వయోపరిమితి సడలింపబడును. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు, పాకిస్థాన్ కాందిశీకులకు పైచెప్పు వయోపరిమితి సడలింపబడును. జీతము: రు 205-7-240-8-280 కాలక్రమేణా ఇంతకంటే ఎక్కువ జీతము పొందు అవకాశములు గలవు. అభ్యర్థులు స్వంత ఖర్చులపై ఢిల్లీలో ఇంటర్వ్యూకు హాజరుకావలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థులు వైద్య పరీక్ష ద్వారా అర్హత పొందిన వెంటనే ఉద్యోగములో చేరవలసి యుండును.

సాదా కాగితముపై ప్రాసిన దరఖాస్తులను ఇంజనీర్-ఇన్-చీఫ్ (బాంచి, (ఇ కోర్డ్), ఆర్మీ హెడ్‌క్వార్టర్స్, కాశ్మీర్ హౌస్, న్యూఢిల్లీ—11 నకు 30 అగస్టు 1963 తేదీలోగా చేరునట్లు పంపవలెను. (i) పూర్తి పేరు (2) పుట్టిన తేదీ, స్థలము (3) అర్హతలు, అభ్యర్థులు చదివిన విద్య, సాంకేతిక సంస్

చైనీయుల పెడద తాత్కాలికం కాదు

త్యాగాలకు దేశం సిద్ధం కావాలని శాస్త్రి హెచ్చరిక

అజ్మీర్, జూలై 28: గత సంవత్సరం అక్టోబరులో చైనీయుల దురాక్రమణ వల్ల ఏర్పడినమువ్వ అల్లాగేనన్నదనీ, భారత దేశం బలీయంగా ఉండే వీలుందని దేశాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఇక్కడ చెప్పారు.

శ్రీ శాస్త్రి, హోంగార్డుల సమావేశంలోనూ, జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలోనూ ప్రసంగించారు. ఈ రెండు సమావేశాలలోనూ భారత ఉత్తర సరిహద్దులలో చైనీయులు పెద్దపెట్టున సాగిస్తున్న సైనిక సమీకరణగూర్చి వారు ప్రస్తావించారు. అనవసరమైతే ఎంతటి త్యాగానికైనా సిద్ధం కావాలని వారు ప్రజలకు ఉద్బోధించారు.

దేశాంగమంత్రి హోంగార్డుల సమావేశంలో ప్రసంగిస్తూ, చైనీయుల పెడద తాత్కాలికమైనదికాదనీ, అది చాలాకాలంపాటు కొనసాగవచ్చునని చెప్పారు. 60 కోట్ల జనాభాగల చైనా బలహీనమైన శత్రువు కాదనీ, పైపెచ్చు అది నిర్విరామంగా తన ఆయుధ శక్తిని అభివృద్ధి పరచుకుంటోందనీ చెప్పారు.

ఇలాంటి పరిస్థితులలో ప్రజలు తమలో తమకుగల విభేదాలను విస్మరించి, సదాలును ధైర్యంతోనూ, పట్టుదలతోనూ ఎదుర్కొనాలని శ్రీ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

చరిత్రతో జూదం: చైనాపై జడ్. ఎ. అహమ్మద్ విమర్శ

ఇండోర్, జూలై 28: ఈనాటి నాగరకత శిథిలాలపై నూతన నాగరకతను సృష్టించాలన్నభావం చైనా వాసుకుల కున్నట్లయితే; వారు "చరిత్రతోనూ, ప్రాణకోటితోనూ" జూదం ఆడుతున్నారని అనుకోవలసి వస్తుంది భారత కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యుడు డా॥ జడ్. ఎ. అహమ్మద్ నేడు ఇక్కడ చెప్పారు.

అలాంటి జూదంవల్ల, ముఖ్యంగా ఈ అణ్వాయుధ యుద్ధ యుగంలో చైనా వాయుకులు అపారనష్టం పొందవలసి వస్తుందని డా॥ అహమ్మద్ ఇండోర్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ వివరం చేశారు.

భారత-చైనా దేశాలు రెండూ శాంతియుత సహజీవనం సాగించడానికి అవ్యితమైన ఒప్పందం చేసుకునేవరకూ భారతదేశంమీద చైనీయులు కొత్తగా దురాక్రమణ జరిపే ప్రమాదం ఉండనే ఉంటుందని ఆయన అన్నారు. "అలాంటి ఒప్పందం కుదిరేవరకూ భారతదేశం అప్రమత్తంగా ఉండి, ఉత్తర సరిహద్దులలో మరొకసారి దురాక్రమణ జరిగితే ఎదుర్కొనడానికి సర్వసన్నాహాలు చేసుకోక తప్పదు" అని కూడా వారు చెప్పారు.

భారత కమ్యూనిస్టుపార్టీలో చైనా అనుకూల వర్గమనికానీ, రష్యా అనుకూల వర్గమని కానీ లేదు డా. అహమ్మద్ ప్రకటించారు. "మనదేశంలో ఉన్న పరిస్థితులనుబట్టి, రాజకీయాలనుబట్టి పార్టీ కార్యకర్తలలో సిద్ధాంత సంబంధమైన అభిప్రాయభేదాలు వచ్చాయి. భారత కమ్యూనిస్టుపార్టీ ఎన్నుకున్న పంథా, అటు రష్యాకు అనుకూలమైనదిగాని, ఇటు చైనాకు అనుకూలమైనదిగాని కాదు. అది స్వతంత్రంగా భారతీయ పంథా చైనావట్ల మా పార్టీ అనుసరిస్తున్న చైనాతోకూడా కలిగిన అనుభవాలే కారణం" అనికూడా వారు చెప్పారు.

చైనాతో పాకిస్తాన్ ప్రేమ కలాపం

భారత ముస్లింలీగ్ అధ్యక్షుని విమర్శ

బెంగళూరు, జూలై 28: చైనాతో పాకిస్తాన్ సాగిస్తున్న ప్రేమ కలాపాన్ని భారత ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ తీవ్రంగా విమర్శించారు. "వారు చైనాతో నెరపుతున్న మైత్రిని మేము ఖండిస్తున్నాం" అని ఆయన అన్నారు.

దీనివల్ల పాకిస్తాన్‌బాధపడకపోతే చైనాతో మైత్రి వారిని నాశనంచేస్తుంది. చిట్ట చివరకు చైనా ఆదేశాన్ని కబళించేస్తుంది" అని శ్రీ ఇస్మాయిల్ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

పాకిస్తాన్ భారతదేశంతో తనకుగల విభేదాలను విస్మరించి, చైనీయుల దురాక్రమణను అంతమొందించటంలో సహకరించాలంటూ లోగడ తాము వెల్లడించిన అభిప్రాయాన్ని పునరుద్ఘాటిస్తూ, అనవి జరిగినట్లయితే భారత-పాకిస్తాన్‌దేశాలు ప్రశాంతంగా కూర్చుని తమ అభిప్రాయభేదాలను పరిష్కరించుకోవచ్చునని శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

ప్రస్తుతం ఇక్కడ సమావేశమవుతున్న ముస్లింలీగ్ భారతదేశం ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన తీర్మానాన్ని ఆమోదించవచ్చు.

జైలుకు వెళ్ళడానికి మార్లన్ బ్రాండో నిర్ణయం

నీగ్రో హక్కుల పోరాటం

టొరన్స్, (కాలిఫోర్నియా) జూలై 28; నీగ్రోలకు పౌర హక్కులు లభింపజేసేందుకై జరిగే పోరాటంలో తాము జైలుశిక్షకు సిద్ధమేనని ప్రఖ్యాత సినీనటుడు మార్లన్ బ్రాండో ప్రకటించారు. ఈయన వయస్సు 39 సంవత్సరాలు. ఇటీవలే అస్సాలిలో చికిత్సపొందారు. వైద్యుల వలహాను లెక్కచేయక నిన్న నీగ్రో ప్రదర్శకులతో చేరిపోయారు. 20 మంది అరెస్టయారు. కాని బ్రాండో మాత్రం అరెస్టుచేయలేదు. "మీరు ముందుకు వెళ్ళిపండి మీ దారిన" అని మాత్రం పోలీసులు ఒకసారి చెప్పారు. త్వరలో మెరీల్యాండ్‌వెళ్ళి ఆందోళనలో పాల్గొంటానని బ్రాండ్ అన్నారు. అనవసరంగా శ్రమపడవద్దని నీగ్రో మిత్రులు కేంబ్రిడ్జినుంచి లేఖ వ్రాసిన విషయం ప్రస్తావిస్తూ "అది నీగ్రోల విషయమేకదు. నాది; అందరిదీ కూడాను." అని చెప్పారు.

లండన్‌లో గూఢచారివర్యులకు ఆవకాశమివ్వగలడంటూ జరిగిన ఆరోపణలు నిరాధారమని జీల్డ్‌జెయిల్ కోర్టువారు తీర్పునిచ్చిన తర్వాత డా॥ గాసిప్రీమార్టిల్ తన స్నేహితురాలు ఎమీలారూత్‌వెల్‌తో కలిసి సంతోషంగా బయటికి వచ్చారు. "మీ భవిష్యత్కార్యక్రమం ఏమిటి?" అని విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి 40 సంవత్సరాల వయస్సుగల ఆ డాక్టరు నిరాకరించాడు. —యు. పి. ఐ.)

మునగాల, భద్రాచలం ప్రాంతాల విద్యార్థులు

ముల్కీలుగా గుర్తింపుకు రాష్ట్రప్రభుత్వం సంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 28: భద్రాచలం డివిజన్‌కు చెందిన విద్యార్థులకు రాష్ట్రంలో ఏ విశ్వవిద్యాలయం తాలూకు వైద్య, వృత్తి కళాశాలల్లో సీట్లు దొరక్కపోవడాన్ని గురించి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కొంత చర్చ జరిగింది.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ వెంగళరావు నేడు ఈ విషయమై శాసనసభలో ఎత్తారు. భద్రాచలం ప్రాంతవిద్యార్థులరాష్ట్రంలోను మూడు విశ్వవిద్యాలయాలలో ఏ విశ్వవిద్యాలయము తమ పరిధికి రానియెడ లేదని, పూర్వం తూర్పు గోదావరిజిల్లాలోవున్న భద్రాచలం ప్రాంతాన్ని ఇప్పుడు ఖమ్మంజిల్లాలో చేర్చడంతో ఆ ప్రాంతం నుంచి విద్యార్థులకు ఈ విచిత్రమైన అవస్థ దాపురించిందనికూడా ఆయన చెప్పారు.

"ముల్కీ అయితేనేగాని తెలంగాణలో వారికి కళాశాలల్లో స్థానంవుండదు ఆంధ్రప్రాంతం వారు వీరు ఎప్పుడు లేదు గాబట్టి ఆ ప్రాంతంలోని విశ్వవిద్యాలయాలు వారిని దరిచేరనియడంలేదు."

ఈ విషయం ఇట్లా జరుగుతున్న దని చెప్పడానికి ఒక ప్రత్యేకమైన ఉదాహరణనికూడా ఆయన రాష్ట్రవిద్యామంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

అప్పుడు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు కల్పించుకొని ఇట్లా చెప్పారు: "మునగాల పరగణానుంచిగూడా ఇటువంటి ఫిర్యాదులు వచ్చివున్నాయి. కృష్ణాజిల్లాలోవున్న మునగాల పరగణానుపల్లెండజిల్లాలో చేర్చడం జరిగింది. అందువల్ల ఆపరగణా వారునులైన విద్యార్థులను ముల్కీలుగానే లెక్కచేయాలనిందిగా ఉత్తర్వులు జారీచేసివున్నాము. ఇప్పుడు భద్రాచలం డివిజన్‌విషయంలోగూడాఅటువంటి ఉత్తర్వును జారీచెయ్యాలనే ప్రభుత్వం సంకల్పించివుంది. ఈ డివిజను విద్యార్థులను ముల్కీలుగా గుర్తించివలసిందని ఉత్తర్వులు జారీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది."

2,93, వేల బస్తాల పంచదార నిల్వ

నిజాం ఫాక్టరీ గిడ్డంగుల్లో ఉన్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, జూలై 28: బోధన్, హైదరాబాదు, సికింద్రాబాదుల్లోని నిజాం పంచదార ఫ్యాక్టరీ గిడ్డంగులలో జూన్ 27, 1963 నాటికి నిల్వఉన్న పంచదారబస్తాలు 2,93,832 అని నేటి ఉదయం రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డి ఒకప్రశ్నకు సమాధానంగా వెల్లడిచేశారు. ఈ నిల్వలకు ఉత్పత్తియైన సరళలో భారతప్రభుత్వం చేసిన కేటాయింపులకు పోను మిగిలిన సరకు.

కేంద్రప్రభుత్వం పంచదార అమ్మకం, సరఫరాలపై ఆంక్షలు విధించినందున ఈవిధంగా సరకు నిల్వవుండటం తటస్థించిందని వారు తెల్పారు. ఈ పరిశ్రమ ప్రత్యేక పంటకాలనికి సంబంధించినదై వుండటంకూడా మరొక కారణమని వారన్నారు.

అనంతరం ప్రశ్నలకు సమాధానమిస్తూ వారు పంచదార సరఫరాపరిస్థితి మెరుగవుతున్నందున ప్రస్తుతం పంచదారకు రేషనింగు ప్రవేశపెట్టే ప్రతిపాదనేదీలేదని తెల్పారు.

కర్ణాటక సంగీతానికి 'అరియకుడి' సేవ

అభినందన సభలో మైసూర్ గవర్నర్ జోహార్లు

మదరాసు, జులై 29: సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు సంగీత రత్నాకర శ్రీ అరియకుడి రామానుజఅయ్యంగార్, సంగీత కళకు 50 సంవత్సరాలు సేవ చేసిన సందర్భంలో నిన్న సాయంత్రం రాజాజీహాలువద్ద సన్మానసభ జరిగింది.

ఈ సభకు అధ్యక్షతవహించిన మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్ ప్రసంగిస్తూ అర్ధ శతాబ్దంపాటు ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న అరియకుడిలో దీక్షిసవారు ఆట్టేమ ఉండిపోయారన్నారు.

శ్రీ అరియకుడి రామానుజ అయ్యంగార్ అభినందనసంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి. రాజమన్నార్ శ్రీ వడియార్‌కు స్వాగతపత్రం సమర్పిస్తూ ఆయనను 'సంగీత సామ్రాజ్య చక్రవర్తి'గా అభివర్ణించారు.

శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి శ్రీ వడియార్, శ్రీ రామానుజ అయ్యంగార్లకు ఆశీస్సులు పలికారు.

శ్రీ రామానుజ అయ్యంగార్ తనకు జరిగిన సన్మానానికి ముగ్ధునంగా సమాధానమిస్తూ తాను కర్నాటక సంగీతానికి ఏమైనా సేవచేసివుంటే అందుకు శ్రీరామచంద్రమోర్తి శ్రీ త్యాగిబ్రహ్మాల కృపాకటాక్షమే కారణమన్నారు.

గురి తప్పని ప్రధాని నేర్పు

హైదరాబాదు, జులై 28: గురిమాసి కాల్చటంలో తమకు మంచి నేర్పు ఉన్నదియాన్ని నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రదర్శించారు.

ప్రధానికి సమీపాన 60 అడుగుల దూరంలో 10 అంగుళాల కర్ర పుల్ల ఉంచబడింది. ప్రధాని తుపాకిని గురిమాసి కాల్చి మొదటి గుండుతోనే పుల్లని పడగొట్టారు.

ఇది కేవలం కాకతాళీయంగా జరిగిందని ప్రధాని తర్వాత అన్నారు.

ప్రధాని నేర్పుమాసి అచట నిలబడివున్న శతసహస్ర జనసమూహం పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేసింది. వారిలో ఆంధ్రప్రదేశ్ గవర్నరు, ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు ముఖ్యమంత్రులు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, డా॥ బి. రామకృష్ణారావు మొదలైనవారు ఉన్నారు.

ప్రధాని నేటి సాయంత్రం ఆంధ్రప్రదేశ్ స్కౌట్ క్లబ్ నడుపుతున్న రైఫిల్ శిక్షణ, ప్రథమ చికిత్స శిక్షణా పాఠశాలను సందర్శించారు. ఆ సమయంలో ఈ సంఘటన జరిగింది.

వ్యవసాయ రంగంలో అత్యధికోత్పత్తి

సమాజవికాసమంత్రులసభలో నందా పిలుపు

పల్లెలుప్రాతిపదికగా ప్రణాళికారచనసాగాలని సలహా

న్యూఢిల్లీ, జులై 28: వ్యవసాయోత్పత్తులను వృద్ధి చెయ్యడానికి యావచ్ఛక్తిని కేంద్రీకరించవలసిందని ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సమాజవికాసశాఖను కోరారు.

అఖిలభారత సమాజ వికాసం, పంచాయతీరాజ్ వార్షిక మహాసభకు శ్రీ నందా ప్రారంభోత్సవం జరుపుతూ భారతదేశం మనుగడకే ముప్పుతెప్పలు పడుతుంటే సంగీతం పాడుతూ కూర్చోలేమని ఇంకా యిలా వాక్రుచ్చారు:

"భారతదేశం ఎప్పుడు తన మనుగడకే పాటుపడవలసి వస్తున్నది. ఇట్టి విపత్సమయంలో ఇక్కడ అక్కడ సంగీతం తరగతులు ప్రారంభించడంవంటి అప్రధాన విషయాలపై కృషిని కేంద్రీకరించరాదు. సమాజ వికాసశాఖ నిధులను వ్యవసాయోత్పత్తికి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని సంబంధించిన కార్యక్రమాలకే వినియోగించాలి.

"దేశం యిప్పుడు చాలా క్లిష్ట స్థితిలో సాగిపోతున్నది. మన బాధ్యతలు మెండు, వీటిని నిర్వర్తించకపోతే మన అందరిగతి ఏమి కానున్నదో తెలియకుండావుంది.

"శక్తికిమించిన బాధ్యతలు తీసుకొనడం వల్ల ఇతరకార్యక్రమాలకువలె సమాజవికాస కార్యక్రమానికికూడా కొంత దెబ్బ తగిలింది. బాధ్యతలు పెరిగితే నిర్వహణ సామర్థ్యం తగ్గే ప్రమాదంవుంది.

అభివృద్ధికృషి "అడుగు"మంచి ప్రణాళికాబద్ధంగాసాగాలి. వ్యవసాయ వస్తోత్పత్తికి సంబంధించినంతవరకు గ్రామీణప్రాంతాలలో ప్రతి ఒక్కకుటుంబం ఇతోధికోత్పత్తి సాధించేందుకు వీలుగా కార్యక్రమాలు రూపొందించాలి.

ప్రస్తుతం అన్నిప్రణాళికలు ఊర్ధ్వదృష్టితో తయారుకావడం, వాటి భారంవల్లే కర్షకులు ప్రణాళికా రచనలో ఎట్టిపాత్ర వహించకపోవడం విచారకరం.

"భారత్‌వంటి అభివృద్ధి చెందని దేశంలో ఆర్థికాభివృద్ధి సమన్వయకృషి ద్వారాను వివిధములైన ప్రాజెక్టుల పరస్పరక్రమం నిర్ణయించడంపైనే ఆధారపడి వుంటుంది. ప్రణాళికారచనలో ఈ విషయానికి సంబంధించినంతవరకు విశదదృష్టి లేనట్లు తోస్తున్నది.

సమాజవికాసంవంటి ముఖ్యకార్యక్రమం ఫలితానికి వచ్చేసరికి వ్యవసాయోత్పత్తిలో అది సాధించిన అభివృద్ధి ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకొనిరావడానికి కొంతకాలం పట్టింది.

పంటలు ఒక్కొక్క సంవత్సరం బాగా వుంటాయి. ఒక్కొక్కప్పుడు పోతాయి. పంటల ప్రమాణమనేది అనేక విషయాలపై ఆధారపడి వున్నది.

అయినా ఒక్క విషయం చెప్పక తప్పదు. వ్యవసాయోత్పత్తి పెరుగుదల మాత్రం పరిస్థితి ఆవసరాలకు, అభివృద్ధి ఆవశ్యకతకు తగినట్లు లేదు.

పెక్కు రాష్ట్రాలలో బ్లాక్‌కును సందర్శించిన అధికారులు, కార్యక్రమం అమలులో చాలాపెద్ద లోపాలను వేలెత్తిచూపారు. అవులు సాధ్యమైనదీ, తగినన్ని వున్నవికూడా అమలు కాలేదు. ఇది నిజంగా ఆసంతృప్తికరం.

గ్రామ ప్రణాళికల ప్రాధాన్యాన్ని ప్రణాళికా రచయితలు, వివిధస్థాయిలలోని కార్యనిర్వహణాధికారులు ఇప్పుడిప్పుడే గుర్తించడం సంతోషదాయకం. ఇది చినాడ్ జరుగవలసింది. అయినా ఈ లోటుకు బాధ్యత నాపైకూడా కొంత వుంది.

కోట్లాది ప్రజలు గ్రామీణ వలంటీర్ దళంలో చేరి నమోదు చేసుకొనడం, లేదా సమాజం శ్రేయస్సుకై స్వచ్ఛందసేవ చేయడాని ముందుకు రావడం నాకు దిగ్భ్రాంతి కలిగించింది.

అటువంటి ప్రణాళికలకు ప్రజలు అనిధంగా ముందుకు రావడమనేది అసందేహదగినవిషయం. అయితే వారిని ఉపయోగించుకొనడంలోనే సామర్థ్యం, విజ్ఞత ప్రదర్శించాలి.

పల్లె గ్రామాలలోను, పట్టణ ప్రాంతాలలోను జీవన వ్యయప్రమాణంలో చాలా వ్యత్యాసం వుంటున్నది. గ్రామస్థులను మరింత లాభదాయకమైన పనులు చూపాలి. గ్రామాలలో నిర్మాణకృషి, సమాత్పత్తి కార్యక్రమం తీవ్రతరం చెయ్యాలి."

వివిధ రాష్ట్రాల అభివృద్ధి కమిషనర్లు, కేంద్ర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ మహాసభలో సమాజవికాస పంచాయితీ రాజ్ శాఖమంత్రి, శ్రీ ఎస్. కె. డే కూడా ప్రసంగించారు.

సమాజవికాసం, పంచాయితీ రాజ్ కృషి వల్ల వీర్యుడిన యంత్రాంగాన్ని పరిగా వినియోగించుకొంటే దేశంలో ఆర్థికాభివృద్ధి గతి చాలా త్వరితం కాగలదని డే తన ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే ఉన్ని నిధులలో సంపూర్ణఫలితాలు సాధించడానికి కృషిమటుకు అవసరమై వున్నదన్నారు. ఇకా యిలా పేర్కొన్నారు

"సమాజవికాస సభలో వ్యవసాయం ప్రాధాన్యం తుదకు గుర్తించబడిన దుకు హర్షిస్తున్నాను.

గ్రామాలలో ఉత్పత్తి పథకాల అవసరతను ప్రణాళికా రచనాసంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి జెబుతూ వచ్చారు. అయితే ఇన్నాళ్ళకుకాని దాని ప్రాధాన్యం గుర్తించబడలేదు.

విలేజ్ కెపాసిటీ వర్కర్ అనికొన్నిచోట్లను నిర్వహించవలసి వుంటుంది. వాటిలోకి ఆయనను మరి పాల్గొన్నది అత్యవసరమైన వ్యవసాయోత్పత్తి వృద్ధికి పాటుపడేందుకు. ఆయనకు వ్యవధి లేకుండడంలేదు. ఇకనైనా ఆయన తన ప్రధానకర్తవ్యం నిర్వహించేందుకు వీలుగా కార్యక్రమం పునర్విభజన జరిగితే బాగా వుంటుంది."

సమాజవికాస కార్యక్రమం ప్రభావం గురించి, లోపాలుగురించి సభవారు క్షుణ్ణంగా పరిశీలించి, లోనుగులు నివారించే మార్గాలను సూచిస్తారని ఆశిస్తున్నట్లు శ్రీ నందా, శ్రీ డే తమరమ ప్రసంగాలలో పేర్కొన్నారు.

నేటికాలపు మృగయా వినోదం

నెహ్రూ విమర్శ

హైదరాబాదు, జూలై 28:—నేటి రోజుల్లో పెరుగుతున్న వేటాన్ని నేడు ప్రధాని శ్రీ నెహ్రూ తీవ్రంగా నిరసించారు.

ఇటీవల రైఫిల్ క్లబ్ ఇచ్చిన విందులో పాల్గొని మాట్లాడుతూ వేటలోకి వేటగాడు తుపాకీ పట్టుకు [illegible] నిలబడి వేటాడడం అన్నదే అసలు ప్రమాదం. ఎదురుగా ఎడంగా ఇంకొకడు ఎంతటి ధైర్యస్థుడు మాస్టర్ అయినా టాటికి [illegible] ఉండాలని వారు చెప్పారు.

దేశ యువకులకు ఆయుధ శిక్షణ అవసరమైనదుకు వారు [illegible] వెలిబుచ్చారు. ఈ శిక్షణ వారు లేవు మంచి పౌరులుగా తయారు కావాలానికి ఉపయోగపడుతుందని ప్రధాని తెల్పారు.

పౌరశాఖ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు, డా॥ బి. రామకృష్ణారావు ప్రధానిని లోతుగ అడిగినారు.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంధే రఘురామ గుప్తగారు

ఈక్రింద వివరింపబడినప్రకారం పర్యటించెదరు

తిరుపతి, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, అనకాపల్లి, వాల్తేరు, బరంపురం, వరంగల్ (హనుమకొండ), హైదరాబాదు, ఆదవాని, బళ్లారి, అనంతపురం, బెంగుళూరు.

1-8-63 గురువారం ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
ఆడిటర్ బంగళా ప్రక్కన వుండిన ఉడ్‌ల్యాండ్ హోటల్‌లో, 1/23, స్టేషన్ రోడ్, కడప.

2-8-63 శుక్రవారం ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
డా॥ ఆర్. గోపీనాథ్‌గారి ఇంటిలో, 28, గంగూంద్ర మండపం వీధి, మార్కెట్ ఎదురుగ, తిరుపతి

3-8-63 శనివారం పగలు 1 గం. నుండి 4-8-63 ఆదివారం పగలు 11 గం. వరకు
గోకుల బృందావన్ హోటల్, నెల్లూరు

5-8-63 సోమవారం ఉ॥ 8 గం. నుండి 6-8-63 మంగళవారం పగలు 12 గం. వరకు
రూం. నెం. 8, మాడరన్ హిందూ హోటల్, పాత్రుని రోడ్, విజయవాడ-1

7-8-63 బుధవారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
హనుమాన్ టాకీస్, రాజమండ్రి

10-8-63 శనివారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
రోజా క్వార్టర్స్, అల్లిపురంజంక్షన్, వాల్తేరు

11-8-63 ఆదివారం పగలు 1 గం. నుండి సా॥ 5 గం. వరకు
జి. వి. వి. కెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ వద్ద, బరంపురం

13-8-63 మంగళవారము ఉ॥ 9 గం. నుండి సా॥ 5 గం. వరకు
సిల్ లాడ్జింగ్, (బస్ స్టాండులో) హనుమకొండ

14-8-63 బుధవారము పగలు 2 గం. నుండి 15-8-63 గురువారము పగలు 12 గం. వరకు
రూం నెం. 17, శంకర్‌షేర్ హోటల్, అప్‌జల్‌గంజ్, గౌలిగూడ చమన్ దగ్గర, హైదరాబాదు

17-8-63 శనివారము పగలు 12 గం. నుండి సా॥ 5 గం. వరకు
కేరళ కేఫ్ లాడ్జింగ్, ఆదవాని

18-8-63 ఆదివారము ఉ॥ 10 గం. నుండి సా॥ 5 గం. వరకు
రూం. నెం. 14, గార్డన్ హోటల్, ఆదవాని బస్ స్టాండు వద్ద, బళ్లారి-2

19-8-63 సోమవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
శాంతినివాస్ రిక్రైరింగ్ రూమ్స్, అనంతపురం

21-8-63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 6 గం. వరకు
రూం నెం. 27, తాజ్ మహల్ హోటల్, గాంధీనగర్, బెంగుళూరు-9, ఫోన్: 2422

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంధులు, పక్షవాయువు, బోదలు, నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెర వ్యాధి), నుఖ వ్యాధులు, వరిణామశూలలు (కడుపు నొప్పులు), నన్నపాటి వారు లావగుటకు, నమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగు కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే నష్టాలు చేయబడదు. ఔషధమునకై పూర్తి పైకము ముందుగా చెల్లించిన, వారికోరిన వస్తువులు నేనికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపబడును.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రూ॥ 5/-

పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక:— ఔషధములు తీసికొనుగోరువారు, డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు అర్డరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసికోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ యివ్వబడవు.

ఫోన్ నెం: 22.
టెలిగ్రామ్స్: 'లెప్సిన్' LEPSIN
మార్కాపురం (P. O.)
కర్నూలు జిల్లా. (A. P.)

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రోడక్ట్స్,
పి. బి. నెం.: 26.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ

ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

యీ క్రింద నుదహరింపబడిన పనులకు సీలుచేసిన టెండర్లు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, సీలేరు, విశాఖ జిల్లావారికి 27—8—63 మధ్యాహ్నము 3 గం॥ వరకు పంపవచ్చును.

వరుస నెం.	పని యొక్క వివరము	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు సొమ్ము	టెండరుసెట్టు ఖరీదు
		రూ.	రూ.	రూ. నయా పై
1.	పెన్‌స్టాకు గ్రేడింగు త్రవ్వకము పని (4 మరియు 5 యూనిట్లు)...	11,60,000	29,000	30-60
2.	హైడ్రో పవర్‌హౌస్ త్రవ్వకము పని (4 మరియు 5 యూనిట్లు)...	3,20,000	8,000	30-60
3.	టెయిల్ రేస్ పూలు త్రవ్వకము పని (4 మరియు 5 యూనిట్లు)...	7,00,000	17,500	30-60

పై నుదహరింపబడిన పనులు సీలేరు ఆనకట్టవద్ద జరుగును నర్సరు ఆనకట్ట విశాఖపట్నం వర్షిసట్నం రోడ్డు రైల్వే స్టేషనునుండి సుమారు 100 మైళ్ళు గలదు.

టెండరు సెట్టుదలచువారు పై నుదహరింపబడిన ధరావత్తు సొమ్ము శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారి ఖాతాలో జమ కట్టవలెను. నిర్ణయింపబడిన టెండరుదారుడు టెండరు మొత్తముపై 5% సొమ్మునందు లోగడ కట్టిన ధరావత్తు సొమ్ము పోను మిగిలిన పైకము ఎగ్రిమెంటుకు పూర్వము కట్టవలెను. "Revenue Deposits to the credit of The Superintending Engineer, Sileru Hydro Electric Scheme Sileru"

ఏ టెండరుదారుడైనను G.O.M.S. 3094 P.W.D. dated 25-11-57 మనుసరించి చీఫ్ ఇంజనీరు ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు వారి ఖాతాలో రూ. 50,000/- డిపాజిట్టు చేసినచో వదరు టెండరుదారుడు టెండరు ధరావత్తు క్రింద 1% శాతము మాత్రము కట్టిన చాలును.

టెండరు సెట్టు ఖరీదు ప్రభుత్వ బ్యాంకులలోగాని, ప్రభుత్వ ట్రెజరీలలోగాని, పబ్లిక్ ట్రెజరీలలోగాని యీ క్రింది ఖాతాలో జమ కట్టవలెను.

"P.W. III Other - Remittances - Receipts on account of Superintending Engineer, Sileru Hydro Electric Scheme, Sileru, Visakhapatnam District."

టెండరు సెట్టు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు సెట్టు తేది 13-8-1963 నుండి యీ ఆఫీసునుండిగాని, విశాఖపట్నం బ్రాంచి ఆఫీసునుండి గాని, చీఫ్ ఇంజనీరు (సివిల్), ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, హైదరాబాదు, హైదరాబాదునుండి గాని పొందవచ్చును. ఏ ఇతర విషయములు తెలిసికొనదలచినను యీ ఆఫీసునుండి, ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

Telegrams:
"SEELENGER" Chintapalli
"SEELENGER" Visakhapatnam

(సం) జె. ఎ. మర్రె,
సూపరింటెండింగు ఇంజనీరు, ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము.

మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ శ్లాఘించారు.

భారత విద్యార్థులను ప్రదర్శించిన శ్రీ కామరాజ్, గొప్పపరిణామద్వారా ఉన్నత స్థానాన్ని అలంకరించ గలిగారని యూ సాయింత్రం సాల్ట్ కొటార్స్‌వద్ద ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ కేంద్రమంత్రి విశదంచేశారు.

రికా అధికారులతో భారత ఆకాశవాణి కుదుర్చుకున్న ఒప్పందాన్ని శ్రీ చక్రవర్తి, రాజగోపాలాచారి బలపరిచారు.

హిమాలయా సరిహద్దులోని దేశాల్లో భారతప్రవర్తన యివ్వటికే ఆదర్శప్రాయంగా ఉన్నదని, "వాయిస్ ఆఫ్ అమెరికా"లో భారత ప్రభుత్వం ఒకవిధమైన అంగీకరించటం బాగున్నదని ఆయన చెప్పారు.

హిందీ వ్యతిరేకోద్యమం వాయిదా: అన్నాదురై ప్రకటన

మదరాసు, జులై 28: ఉత్తర సరిహద్దు పరిస్థితి మరింత క్లిష్టంగా కారణంగా ద్రవిడ మున్నేట్ర కజగం తాను తలపెట్టిన హిందీ వ్యతిరేకోద్యమాన్ని వాయ

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ శ్రావణ శుద్ధ నవమి

1963 సం॥ జూలై 30 మంగళవారం మం॥ నవమి వ. 10-13; విశాఖ వ. 2-58; వర్జ్యం సా. 7-25 ల 9-11 తు.

శు॥ దశమి జూలై 31 బుధవారం బు॥ దశమి వ. 12-20; అనూరాధ సా. 5-36; వర్జ్యం రా. 11-43 ల 1-28 తు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
కరవరి యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి
పరాయణము పరమధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ శ్రావణ శుద్ధ నవమి
మంగళవారం

ఘోర ప్రమాదం

బొంబాయికి సమీపంగా అరబ్ రిపబ్లిక్ కామెట్ జెట్ విమానం మొన్న అర్ధరాత్రి సముద్రంలో కూలిపోవడం అత్యంత విచారకరమైన సంఘటన. 60 మంది చనిపోయారనే గాక, మరో ఐదు నిముషాలలో విమానాశ్రయం చేరుతుందనగా ఈ విమానం అకస్మాత్తుగా వినత్తుకు గురికావడం, దానికి తోడు 52 మంది ప్రయాణీకులలో 8 మంది చోదకులలో ఏ ఒక్కరైనా తప్పించుకోగల అవకాశం లేకుండా, నిట్ట నిలువుగా అదిసముద్రంలోకి కూరుకుపోవడం బట్టి ఇది హృదయ విదారకమైన ప్రమాదమని అనిపిస్తుంది. విమానంలో యంత్ర లోపంవల్లనా, లేక తుపాను వల్లనా, లేక చోదకుల పొరపాటువల్లనా సరిగా ఏ కారణం వల్ల ఈ దారుణం జరిగినదో నెమ్మది మీదగాని తెలియదు. కడచిన 12 మాసాలలో మన దేశంలో విదేశీ ప్రయాణీకుల విమానాలకు సంభవించిన ప్రమాదాలలో ఇది రెండవది. విరుదు ఇదే నెలలో, సరిగా ఇదే పరిస్థితులలో అంటే ఇంకా కొద్ద సేపట్లో విమానాశ్రయంలో దిగుతుందనగా ఆలిబ్ లిగూ డి. సి. 3 విమానం పూనా సమీపాన, అర్ధరాత్రి వేళ కూలి అందులోని మొత్తం 94 మంది మరణించారు. ఇప్పుడిది సముద్రంలో కూలిపోతే, అప్పుడది కొండ శిఖరానికి ఢీ కొట్టింది; తేడా ఇంతే ఈ రెండు ప్రమాదాలలో ఒక్కరుకూడా బ్రతుకలేదు.

ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలలోనూ విమాన సర్వీసులను అతి నవీనం చేసి శబ్ద వేగాన్ని మించి ప్రయాణం చేసే భారీ జెట్ విమానాలను విని యోగిస్తున్నారు. ఇవి ఎంత భారీ విమానాలైతే వాటికి సంభవించే ప్రమాదాలలో ప్రాణనష్టం కూడా అంత భారీగా ఉంటోంది. నిరుడు వాడ్ విమానాశ్రయంలో ఒక బోయింగ్ కూలి 130 మంది మరణించారు. న్యూయార్క్ విమానాశ్రయం వద్ద మరో బోయింగ్ కూలి దాదాపు అంతమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలా అడపాదడపా అక్కడక్కడ జరుగుతున్నాయి. వీటికి కారణాలు ఇవి అని ఇదమిత్థంగా చెప్పలేము. ఏ సైన్సు తేనేం విజ్ఞాన శాస్త్రం ఎంత పురోగమించినా, ఎన్ని నవీనమైన సాధనాలు కనిపెడుతున్నా విమాన ప్రయాణం నిరపాయమన్న ధైర్యం ఇంకా కలగడం లేదు. విమాన ప్రయాణాలు విశేషంగా జనాదరణ పొందక పోవడానికి, కేవలం ఛార్జీలే గాక ఈ భయంకూడా ఒక ముఖ్య కారణం.

మన దేశంలోకూడా విమాన సంస్థవారు విమాన సర్వీసులను పూర్తిగా ఆధునికంచేసి, బోయింగ్‌లు, కార్వెలీలు మొదలైన భారీజెట్‌లను ప్రవేశపెడుతున్నారు. ఒక్కొక్క విమానానికి కొన్నికోట్ల ఖర్చు పెట్టి తెప్పిస్తున్నారు. విమానాశ్రయాలను విస్తృతం చేస్తున్నారు. దేశం ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశ మధ్యంలో ప్రయాణాలకు ఇంతటి భారీ విమానాలు అవసరమా అనేగాక, ఇవి పైనా పూర్తిగా నిరపాయం కానప్పుడు విమాన ప్రయాణాలు జనాన్ని ఎక్కువగా ఆకర్షించగలవా అన్న సందేహం కలుగుతోంది.

రష్యా సహాయం: తటస్థ విధానం

భారత్‌పై 'పీపుల్స్ డెయిలీ' విమర్శ

పెకింగ్, జూలై 28: ఏ రాజ్యకూటములలో చేరివుండరాదనే విధానం అనుసరిస్తున్నట్టు తెలియ చెప్పడానికి సోవియెట్ సైనికసహాయాన్ని భారత్ వినియోగపరచుకోవడం వ్యర్థము, వృథా అని "పీపుల్స్‌డెయిలీ" పత్రిక నేడు సంపాకీయంలో పేర్కొన్నది.

రష్యనుంచి సైనికసహాయం తీసుకొంటున్నందువల్ల భారత అభివృద్ధినిరోధకులు ఆమెరికా సామ్రాజ్యవాదులతో సంబంధాలు తగ్గించుకోలేదని, పైగా వాటిబంధాలు దృఢతరమైనవని అక్కడి వెళ్లగక్కు కొన్నది.

బ్రిటన్, అమెరికాలు భారత్‌తో సమానరక్షణబృందం చేసికొనడం ఆసియాశాంతికే మోసకారిత్వం తెచ్చిపెట్టిందనీ, దూరక్రమణ పరులైన అమెరికన్ సిబిరంలో భారత్‌ను లాగుకోవడంలో ఈబృందం ఒక ముఖ్యమైనదని పేర్కొన్నదికూడా.

చైనానుంచి పెద్దపెట్టున దాడి జరిగితే నిమా రక్షణకు దీర్ఘకాలం జరుగుతున్న భారత్ చేస్తున్నవారం శుద్ధాబద్ధమంటూ చైనా-భారత్ సరిహద్దులో కొత్త ఉద్రిక్తతలు నష్టించడానికి ఆసియాశాంతికి ముప్పు తేవడానికి వాటిని తలపెట్టినవని ఆరోపించింది.

భారత్‌ను చైనా ముట్టడించడం కాని, భారత్‌పై చైనా విమానదాడులు జరుపడం కాని కలలో నిమాట అని ప్రతిఒక్కరికీ తెలుసు"నని చైనా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక అన్నది.

ఉద్యోగుల భీమా చట్టానికి సవరణలు

న్యూఢిల్లీ, జూలై 28 ఉద్యోగుల భీమా చట్టానికి కొన్ని ముఖ్యసవరణలు ప్రతిపాదించడం ద్వారా ఆ పథకాన్ని సుదృఢంగను, జవరోధాలు లేకుండను అమలు పరచాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ నేడిక్కడ లోక్‌సభకు తెలిపారు. సవరణలన్నిటి పరిశీలన తెలియజేయడం ఆలస్యమైనదని ఆయన చెప్పారు.

ఇవి ఎప్పుడు అమలుబరుగుతాయనేది నిర్ణయించేది ఈ సంస్థను కేంద్ర ప్రభుత్వ నెలకొల్పింది నేటి సమావేశంలో మద్రాసు, బెంగాల్, కర్నాటకమంత్రులు మహారాష్ట్ర లోగుడుంతి పాల్గొన్నారు.

ఈ సవరణలు అనుసరించి అంగవైకల్యం ఏర్పడినా, ఆధారపడిన వారి అవసరాలైనా ఇన్సు సహాయం రేటు 25 శాతం పెరుగుతుంది. మినహాయింపు రూపాయి కూడా రూపాయిలుంటే రూపాయిన్నరకు పెంచుతారు. ఇదివరకు రు. 150 లోపు సంపాదించుకునే తక్కువ జీతాలవారికి సౌకర్యం కలగించినట్లవుతుంది బ్రువడినా, ప్రసూతి సమయంలోను, పాటించవలసిన పరిశుభ్రతకూడా సూక్ష్మీకరించబడుతాయి.

సమావేశంలో మద్రాసు మంత్రి శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ ఈ సంఘం ఒక ప్రత్యేకశాఖ రూపొందించి వివిధ సంస్థలకు పంపి జవాబులు కోరి 6 వారాలు గడువివ్వాలని సూచించారు.

కమిటీ సభ్యులు వివిధ పారిశ్రామిక కేంద్రాలను ఈనెలలో సందర్శించి వచ్చేనెలలో ప్రత్యేకవిధిగా సమావేశం పెట్టనుంటారు 13 న ఇక్కడ జరుగుతుంది.

మనిలాకు సుకర్ణో ఆగమనం

మనిలా, జూలై 29: మలయా అధ్యక్షుడు, ప్రధాని టంకు మలేసియానుగురించి 'అధివాయిక' చర్చలు జరపడానికి ఇండోనేసియా అధ్యక్షుడు, సుకర్ణో నేడిక్కడకు వచ్చారు.

ఒకగోలు, జూలై 29: ముప్పైనాలుగు వన్నరరీదుల ప్రతిపాదికన చెక్కెర పంపిణీ పద్ధతిని ప్రవేశపెట్టిన తరువాత ఇక్కడ చెక్కెర వినియోగం చాలామేరకు పెరుగుతోంది.

మాస్కో ఒప్పందం

మీద సంతకం

భారత్ నిర్ణయంపట్ల అమెరికా హర్షం

వాషింగ్‌టన్, జూలై 28. అణ్యస్త్రపాటవపరీక్షల పాక్షిక నిషేధానికి ఇటీవల మాస్కోలో కుదిరిన ఒప్పందంమీద తానూ సంతకం చెయ్యాలని భారతదేశం నిర్ణయించుకున్నందుకు ఇక్కడి హర్షామోదాలు వ్యక్తమయ్యాయి. తామూ అణ్యాయుధాలు సమకూర్చుకోవాలని ఉబలాటపడుతున్న దేశాలకు ఈ నిర్ణయం మార్గదర్శకం కాగలదని ఇక్కడ అనుకుంటున్నారు.

త్వరలో అణ్యస్త్రపాటవపరీక్ష నొకటి జరపదలచినట్లు చైనా ప్రకటించినప్పటికీ భారతదేశం ఈ నిర్ణయానికి వచ్చినందుకు అంతా మెచ్చుకుంటున్నారు.

అణ్యస్త్రపాటవ పరీక్షలు నిరవధికంగా ప్రవర్తమంగా 1954 లో కొనసాగిన దేశమే. ఈనాడు అణ్యాయుధాలు చేకూరగలశక్తి తనకూ ఉన్నా మాస్కో ఒప్పందంమీద సంతకం చెయ్యడానికి ప్రత్యేకమంగా సంసిద్ధతను వెల్లడించిన దేశాలలో భారతదేశంకూడా ఒకటి. ఈ విషయం ఇక్కడ అంతా గమనించారు.

చైనా ఈ సంవత్సరాంతంలోగా ఎప్పుడో ఒకప్పుడు తన మొట్టమొదటి అణ్యాయుధపరీక్ష జరపితే జరుపవచ్చునని, యితే అంతమాత్రం చేత అది అణ్యస్త్ర సంపన్న రాజ్యం కాజాలదని అమెరికా సైనిక వర్గాలవారు భావిస్తున్నారు.

ఒకవేళ చైనా అణ్యాయుధాలను తయారు చేయగలిగినా, వాటిని వినియోగించే సాధనాల సమస్య ఇలాగే ఉంటుంది. ఈ సమస్యకు బ్రిటన్‌కూడా ఇంతవరకూ సంతృప్తికరమైన పరిష్కారమార్గం కనుగొనలేక పోయింది.

నాసర్ హర్షం

కైరో, జూలై 28 అణ్యస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధానికి మాస్కోలో కుదిరిన ఒప్పందం ప్రచ్ఛన్నయుద్ధాన్ని అంతమొందించే కృషిలో మొదటిమెట్టని సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ నేడు అభివర్ణించారు.

"ఈ ఒప్పందానికి అన్ని దేశాలవారు కట్టుబడి ఉండాలంటూ భారత ప్రధాని శ్రీ నెహ్రూచేసిన విజ్ఞప్తి సమంజసమైనదే మేము సమర్థిస్తున్నాం" అనికూడా ఆయన అలెగ్జాండ్రియా విశ్వవిద్యాలయంలో వ్యాఖ్యానించినట్లు అన్నారని కైరోరేడియో ప్రకటించింది.

"అరబ్ రిపబ్లిక్‌లోఉన్న మనం శాంతికోసం, ప్రచ్ఛన్నయుద్ధాన్ని అంతమొందించటంకోసం కృషిచేస్తున్నాం" అని శ్రీ నాసర్ అన్నారు.

మాస్కో ఒప్పందం దరిమిలా నిరాయుధీకరణ, అణ్యస్త్రాల విధ్వంసం వంటి వర్తమానాలు తీసుకోవలసి ఉన్నవనీ, ప్రమాదం అణ్యాయుధాలకోసం వెచ్చిస్తున్న ధనాన్ని మానవ సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలనీ ఆయన నొక్కివక్కాణించారు.

చైనా బెదిరింపులకు భారత్ తలవొగ్గదు

రక్షణమంత్రి శ్రీ చవాన్ ప్రకటన: ప్రజలంతా ఏకంగా ఉండాలని ఉద్బోధ

(స్వకీయ విలేఖరి) బెంగుళూరు, జూలై 29:

చైనా సైనికబలంతో భారత్‌ను బెదిరిస్తున్నది. గౌరవ ప్రతిష్ఠలకు భంగకరమైన ఏ షరతులపైన కూడా భారత్ సంప్రతింపులు జరుపదు; బెదిరింపులకు తలవొగ్గదు—అని రక్షణ శాఖమంత్రి శ్రీ వై. బి. చవాన్ గతరాత్రి యిక్కడ చెప్పారు.

ఈ క్లిష్టపరిస్థితిలో తు. చ తప్పకుండా అనుసరించవలసిన ముఖ్యమైన త్రివిధానాలు—జాతి సమైక్యత, ఆర్థికాభివృద్ధి, తటస్థవిధానాలని శ్రీ చవాన్ నొక్కి వక్కాణించారు.

ఢిల్లీకి బయలుదేరడానికిముందు బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన ఇంకా యిలా అన్నారు:

"నేడు పరిస్థితులు ఆందోళనకరంగా వున్నవి ఉత్తర సరిహద్దున చైనా భారత్‌పైకి సైన్యాలను సమీకరించివున్నది. ఈ పరిస్థితులలో పాకిస్తాన్ వైఖరి ఏమిటో తెలియదు. అన్నిసమస్యలను పరిష్కారము చేసుకునేందుకు భారత్ పాకిస్తాన్‌తో చర్చలు జరిపింది. కాని పాకిస్తాన్ ఎలాంటి పరిష్కారానికి రాలేదు. భారత చైనా సరిహద్దువివాదం పరిష్కారానికి కొలంబోసభ రాజ్యాలు కొన్ని ప్రతిపాదనలు చేశాయి. కొన్ని వివరణలతో వాటిని భారత్ ఆమోదించింది. కాని చైనా అంగీకరించలేదు.

ప్రజలు ఈ సమయంలో జడవరాదు నిబ్బరంగా, క్రమశిక్షణతో సమైక్యంగా వుండాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రజలు ధీకంగా నిలిచి పుంటారని తుదివిజయాన్ని పొందిస్తారని నా విశ్వాసము.

దేశరక్షకు సైన్యమొక్కటేచాలదు. నిజానికి ఇరాంటి సమయంలో జాతిమొత్తం ఏకమై నిలవాలి.

అత్యవసర పరిస్థితికి సహకారపు విషయాన్ని ప్రజలు నిబ్బరమైన మనస్సుతో సమగ్రంగా పరిశీలించాలి. దేశంలో ఐకమత్యం లేకపోతేఆధునిక ఆయుధాలతో యుద్ధంలో విజయం చేపట్టడం సాధ్యపడదు.

దురదృష్టవశాత్తు, దేశానికి సహాయకారి కాని పరిస్థితులను కల్పించేందుకు కొన్ని రాజకీయపక్షాల, కొందరు ప్రజల ప్రయత్నించడం జరుగుతున్నది. దురాక్రమణ నవాల్సు ఎదుర్కోవలసిన సమయం మిది. భారతీయులు నిజంగా స్వేచ్ఛకూ [illegible] దేవుడు పరీక్షిస్తున్నాడు. [illegible] పెరుగుతోంది. ప్రజలకే వదలివేయబడినది.

యుద్ధరంగంలోని సైనికులకు ప్రజలు సహాయము సరఫరా చేయాలి. రక్షణకృషి సమిష్టి కృషి. ఇందుకు ప్రతిపక్షాలు, చేతనైనంతా తోడ్పడాలి."

పశుకు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప అధ్యక్షత ఏర్పాటైంది. హోంశాఖమంత్రి శ్రీ పాటిల్ రక్షణమంత్రికి స్వాగతం చెప్పారు.

ఇ. ఎం. ఇ. కార్మికుల సభలో కూడా శ్రీ చవాన్ ఉపన్యసించారు. వర్క్‌షాప్ అధికార్లు భార్యలు జాతీయ రక్షణనిధికి గమారు 33 వేలకు పైగా రక్షణ మంత్రికి సమర్పించారు.

పాకిస్తాన్‌కు రెండు విధాల నష్టం

రెండువిధాల నష్టమనే రాత పాకిస్తాన్‌కు పట్టిందని అఖిలభారత ముసిలిం లీగ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ విన్పించిన ప్రకటించారు,

"చైనా సలహాగలిగిందంటే పాకిస్తాన్‌ను కబళించి వేస్తుంది. చైనా సలహాలేకపోతే పాకిస్తాన్‌కు మనుగడలేదు." అని శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

హైటీ పాలన

హైటీ ప్రభుత్వం పెరుగుకు ప్రజాస్వామ్యమే. కాని నిజ పరిస్థితులు వేరు. ప్రెసిడెంట్ డువాలియర్ ఆ దీనికి నియంతగా తయారైనాడు. ఆ రాజ్యంలో ఎక్కడమావిడా ప్రజలకు అతి ప్రభుత్వం మంటే హడలు. ఇప్పుడు బయటివున్నవారు మరుక్షణం విపత్తులో పడతారు.

ఆ దీని ముఖ్యపట్టణమైన పోర్ట్—ఆ-ప్రిన్స్‌లో ఒకరాత్రి కారులవాడు వర్క్‌షాప్‌కు మంత్రివర్గం యొక్క సమగ్రశాల నొకదానికి కాలా కాయ్యడగా మర్మాడు ప్రొద్దుటికి ఆశాలయొక్క ద్వారము దుముళ తీగతో చుట్టబడి ఉరితీయబడి ఉన్నాడు. ఆ లాగే, ముఖ్యపట్టణానికి దగ్గరలోవున్న పెషన్‌విల్ అనుచోట ఇంకొక దేశభక్తుడు కాళ్ళు కూడా చేతులూ కట్టబడి గుచ్చబడి సిలువవేయబడి ఉండెను ఏమిటంటే అమాంతంగా మాయమైపోవడం, లేక ఆక్రమంగా అరెస్టు చేయబడ్డ వారి రాజకీయ బహిష్కారాలవల్ల బాధించబడటం అక్కడ మామూలు అయినది. 1962లో హైటీలో పుట్టి ఫ్రెంచి రిగాడ్ అను కాలుబారి వ్యక్తుగా చూచివెప్పిన విషయాలు ఇవి.

అల్బర్టో బేజా ఫ్లోర్స్

ఇప్పటికీ ఈ రకం దుండగాలు జరుగుతూనే ఉన్నవి. నేషనల్ డెమోక్రటిక్ యూనియన్ పేరిట ఒక ప్యాసెంజరు పార్టీ ఇప్పుడిప్పుడే దేశప్రభుత్వం యొక్క అన్యాయ మార్గాలను ప్రతిఘటిస్తున్నది హైటీ దేశభక్తవర్గం కూడా ఒకటి. యీ పార్టీ ప్రభుత్వంమీద నిరసన తెలియబరుస్తున్నది.

హైటీలో అమలులోఉన్న ప్రభుత్వం పరియొ నదికాదని, నిజమైన ప్రభుత్వం ఒకటి స్థాపిస్తున్నామనీ దగ్గర దీవియైన పోర్టో రికోలోవున్న పాన్‌జాన్ పట్టణంలో హైటీ దేశస్థులు కొందరు ప్రకటించివున్నారు. ఈ ఉద్యమానికి నాయకుడు హైటీలోనే పరిపాలనటే బాయిడిజోయా అను ఒక మాజీ సెనేట్‌సభ్యుడు. మరొకనాయకుడు 1957 వరకు హైటీకి అధ్యక్షత వహించిన డేవిడ్ ఫిగ్నోలి. వీళ్ళుకాక, డామినికన్ రిపబ్లిక్‌లో పాంటోడామినిగో రీవిలో కావ్యాల్ కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు 'విర్గిలియో' అనబడు

"కీలర్ అమాయకురాలు ఎంతమాత్రం కాదు"

నే నామెను ప్రభుచెయలేదని వార్డ్ వాదం: పోలీసులు తన కథనాన్ని మార్చినట్లు ఆరోపణ

లండన్, జులై 29: జూన్ 4 న పోలీసులు తనతో జరిపినట్లు ప్రకటించబడిన గోష్టిలో "చాలాభాగం" "కేవలం కల్పనాకథ" అని డా. స్టీఫెన్ వార్డు సోమవారం నాటి విచారణలో సెలవిచ్చారు.

పోలీసు అధికారులు తన మాటలను తప్పుగా రాసి ఇవ్వగా, జిల్లా జెయిలు న్యాయస్థానం వద్ద జరుగుతున్న తన అయిదవరోజు విచారణలో 50 ఏళ్ల ప్రాయంగల యీ దేహశుద్ధి వాహక నిపుణుడు చెప్పారు.

మిస్–విక్ వాట్ అనే వ్యభిచారిణిని వృభిచారం మిత్రుడు వెస్టెండ్‌కోవి తన సహాపాఠి తీసుకొనిపోమన్నట్లు మిస్ చారెట్ యిచ్చిన సాక్ష్యంపై డా. వార్డ్ నేడు ప్రశ్నించబడ్డారు

"ఈ పడుచు చెప్పింది నిజమే అయితే ఈ కేసులో ఆమెఅబద్ధంచెప్తున్నదనే నా వాదం. ఆమె అట్లా ఎందుకు బొంకుతున్నదీ బయిటపెట్టాలి" అని వార్డ్ జడ్జితో అన్నప్పుడు న్యాయస్థానంలోని పాండరికి 'విద్యుదాఘాతం' కొట్టినట్లనిపించింది.

భోజనాల అనంతరం తిరిగి విచారణ ప్రారంభమైనప్పుడు శ్రీ గ్రిఫిత్ జోన్స్ ప్రశ్నకు వివరణకు బదులిస్తూ, నాకు డబ్బుండి గూడా అధికృష్టమైన దారిద్ర్యాన్ని అనుభవించటమ్లు జూన్ 4న పోలీసులకు చెప్పి ఉన్నామనటం అబద్ధమన్నారు.

భారతీయ డాక్టర్‌ను గురించిన ప్రశ్నలకు సమాధానంగా, మారిలిన్‌రైన్ డేవిస్‌ను రాష్ట్రపర్యటనగాని కీలర్‌ను చార్లెస్‌వద్దకుగాని పంపి ఉండలేదని చెప్పారు

1962 ఆగస్టు నీరటి ఎవరికీ బయటికి వెళ్లి డబ్బు తీసుకొని రమ్మని చెప్పి ఉండలేదన్నారు 'పక్షపాతధారిద్యమ'ని పదాన్ని ఉపయోగించనేలేదని చెప్పారు. మాండీ, రకరకాల పురుషులతోను డబ్బుకోసం తన గృహంవద్ద శృంగికసంపర్కం సాగించిన సంగతి తనకు తెలిసినట్లు పోలీసులకు చెప్పి ఉన్నానటం కూడా సరికాదని వార్డ్ చెప్పారు.

న్యాయమూర్తి మార్షల్ మరిదేనికోసంయీ పురుషులు స్త్రీలతో శృంగికసంపర్కం సాగిస్తున్నారని నీ అభిప్రాయం? వాళ్లు నీ పాలా నీమీదేయకుండా యింట్లో ఉంటున్నారా–వాళ్లు మరి ఏమిచేస్తున్నారని నువ్వు నిజంగా అనుకుంటున్నావు?

వార్డ్: రైన్ డేవిస్, ఆత్మహత్యకు ప్రయత్నంకలిగినవిముందు ఒక నెల రోజులపాటు గృహంలో ఉంది. రాక్మన్‌తో విశ్వసించబడిన పెండ్లి సంబంధంనుంచి ఆమె వచ్చింది. ఆమెకు డబ్బులేదం లేదు. మంచి దుస్తులు వేసుకొని చక్కగా మసాలై వచ్చింది. ఆమె మూలంగా నేమ (బతుకుతున్నాననే ప్రసక్తి లేదు. ఏమైన ఉంటే నామీదనే ఆమె ఆధారపడుతూ ఉండేది.

పునర్విచారణ

వార్డ్ న్యాయవాది శ్రీ బర్జ్ పునర్విచారణ చేస్తూ యీ విధంగా ప్రశ్నించారు. "అప్పుడే లండన్‌లో ఆడుగుపెట్టిన అమాయకురాలైన ఒక పల్లెటూరి పడుచును – క్రిస్టైన్ కీలర్ వీపు కొంటాడుతుంటే డేవిస్‌ను రాష్ట్రపర్యటనకు పంపాలని చెప్పుతున్నారు ఈ విషయాన్ని నువ్వు కాపాలని రాచిపెట్టాలనుకున్నావని నా అభిప్రాయం.

అయితే యీ విషయాన్ని తీసుకోనకూడదు ఉండేందుకు వేరేమార్గం లేదు. విండ్సర్ ఆస్పత్రివద్ద ఆమె బాలింతగా ఉన్న సంగతి నీకు తెలుసునా?

"తెలుసు" వార్డ్ జవాబిచ్చారు. "ఇది ప్రస్తుత పథ్యాప్తుకు ముందుసంగతి." అన్నారు.

శ్రీబర్జ్: 47 సంవత్సరాల వయస్సున్న నీవు, 16 ఏళ్ల ఒక అమాయకురాలు పడుచు చేతనాని వ్యాయాధికారులు అనుకోవటం సమంజసమనే నీ అభిప్రాయమా?

"నే నామెను ప్రభుచేయలేదు. ఆమె అమాయకురాలు ఏ తమాత్రంకాదు"

భారతీయ డాక్టరు డా. నవుంద్రా పేరును పోలీసులకు చెప్పవద్దని మేనేలో కీలర్‌కు చెప్పి ఉన్నానని వార్డ్ అంగీకరించారు. తన పేరును యీ వ్యవహారంలోకి తీసుకురానటం కా. నవుంద్రాను యిష్టం లేదని మెక్‌హాగ్ తనకు తెలిపి ఉన్నారన్నారు.

దేహసంబంధాన వృత్తిపల్లు దాదాపు నాలుగు వేల స్టెర్లింగ్, చిత్రకళద్వారా దాదాపు 1500 స్టెర్లింగు తనకు ఆదాయం వస్తున్నట్లు వార్డు, కోర్టుకు చెప్పారు. ఎంపాల్ కోర్టువద్ద ఉంటున్న సమయంలో డబ్బుకు తనకెంతమాత్రం యిబ్బంది ఉండేదికాదని ఆయన తెలిపారు.

"పడుచులను పేకరించి ఇరుకులకు ఆకర్షటంద్వారా అవినీతి సంపాదనకోసం నీవు ప్రజలకుతున్నావనేవాదం లో నిజమేమ్మ నా ఉందా?" అని పునర్విచారణ సమయంలో శ్రీ బర్జ్ ప్రశ్నించారు.

వార్డ్: అది శుద్ధఅబద్ధం.

శ్రీ మార్షల్: ఒక స్త్రీ వ్యభిచారిణి అని నీవు ఎలా చెప్తావు?

వార్డ్: అది చాలాచిక్కుప్రశ్న. డబ్బుగడించాలనే అభిలాషతప్ప. పురుషులు స్త్రీలమధ్య నీవిధమైన సంబంధంగానీ లేనప్పుడు... ఒక ఉద్రేకంగాని, ఒకవిధమైన మనతగానీ ఏదీ లేనప్పుడు... కేవలం తనశరీరాన్ని అమ్ముకోవటమే వ్యభిచారం.

న్యాయమూర్తి: కేవలం ఉద్రేకంతోను, భావాలను సంపటల్లో లౌకిక సంపర్కానికి, డబ్బు యివ్వాలని నీ ఉద్దేశ్యమా?

వార్డ్: కాదంటి, నిజంగానే నాకూడా

చెప్పలేదు.

తరువాత మరికొన్ని ప్రశ్నలకు వార్డ్ యింకా సూటిగా చెప్పారు. "ఉద్రేకం గాని, తదితర విషయాలుగాని ఆ సంబంధంలోకి చొరబడ్డాయి. అది మంత శాశ్వతమైన సంబంధంగా మారుతుంది. అప్పుడామె చేదిపిసినస్త్రీ అవుతుంది. అలాంటి స్త్రీని వ్యభిచారిణి అనటం తప్పు"

కైరో టోకియో విమానయానం రద్దు

(1 వ పేజీ తరువాయి)

మూడు జరుపుతున్న నౌకలకు విమాన శిథిలాల ప్రమాదంపాలైన వారి శరీరభాగాలు వీటిలో తెలుతూ కనిపించినట్లు ఈ సాయంత్రం వార్తావారం అ దింది.

శకలాలుగాని, విమానశిథిలాలగాని ఒడ్డుకు కొట్టుకు రానప్పుడు భాంతో పోలీసు అధికారులు జపానుమంచి మనోరీరకాలు సుమారు పదుమ్మళ్ల పాడవున గస్తీ ఏర్పాట్లు చేశారు.

"మాస్" ద్వీపంలో ఉన్న బెన్ వారు అక్కడకువచ్చిన విలేఖరులతో మాట్లాడుతూ అర్ధరాత్రివేళ తమకు ప్రబ్రాండమ్మన శబ్దం వినిపించిందని వెంటనే గుడిసెలోంచి బయటకువచ్చిచూస్తే మెరుపులాంటి వస్తువేదో సముద్రంలో పడుతున్నట్లు కనిపించిందని చెప్పారు.

ఆకాశం కారుమేఘాలతో కమ్ముకుపోయి నందువల్ల కుండపోతగా వర్షం పడుతున్నందువల్ల ఈ వేళ పగటిపూట అన్వేషణలో పాల్గొన్న పడవలకు ఇబ్బంది కలిగింది.

ఐ. ఎన్. ఎన్. "తీర్", ఐ. ఎన్. ఎన్. "కావేరి" విమానం కూలినప్రాంతంలో సుమారు 10 చదరపు మైళ్ల వైశాల్యంలో అన్వేషణ జరిపాయిని ఐ. ఎన్. ఎన్. తీర్‌లో వెళ్లిన పి. టి. ఐ. విలేఖరి తెలుపుతున్నారు. జలాంతర్గాములను కనుగొనడానికి మామూలుగా వినియోగించే సోనార్ యంత్రాలు ఈ యుద్ధనౌకలు రెండిటిలోనూ ఉన్నాయి. కూలిపోయిన విమానం శిథిలాలను వెతకటంలో ఇవి ఉపయోగపడుతాయి. కమాండర్ జె. డి. కూపర్ ఆధ్వర్యాన ఈ అన్వేషణ కొనసాగింది. నౌకాబలానికి చెందిన పెక్కుమంది కాడెట్లు అధికారులుకూడా ఇందులో పాల్గొన్నారు. నౌకాబలం గస్తీపడవ సాన్తి, మహారాష్ట్ర ప్రభుత్వం పడవ "వర్ష"కూడా అన్వేషణ జరిపాయి.

భారత వైమానికబలానికి చెందిన లిబ రేటర్ విమానం, బాంబాయి ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన పైపర్‌కబ్ విమానం, కన్నుపొడుచుకున్నా కనిపించని కుంభవర్షంలో, పదే పదే బాగా క్రిందగా ఎగిరి అన్వేషణ కొనసాగించాయి.

ప్రమాదం పాలైన వారి వివరాలు

ప్రమాదంపాలైన విమానంలో మొత్తం 63 మంది జనం ఉన్నారని యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సంస్థ కార్యాలయం అర్ధరాత్రి అనంతరం ప్రకటించింది.

విమానంలో 60 మందిమాత్రమేఉన్నట్లు మొదట అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఇక్కడ ఉన్న యునైటెడ్ ఆరబ్ ఎయిర్ లైన్స్ సంస్థకు బాంగ్‌కాక్‌నుంచి అందిన సమాచారాన్నిబట్టి, ఆ విమానంలో 23 మంది నౌకాకులు–14 మంది ఎన్. ఎన్. కాసియన్‌కు, తొమ్మండుగురు ఎన్. ఎన్. అగ్నాకు చెందినవారు–23 మంది ఫిలిపినోబాలభటులు, మనీలాలోని యు. ఎ. ఎ. సేల్సు మేనేజరు ఉన్నట్లు తెలిసింది.

ఎయిర్ లైన్స్ కార్యాలయం కొంతమంది ప్రయాణీకులపేర్లు ప్రకటించింది. అవి: శ్రీ టి, కొబటా, కుమారి కె. ఇకేగామి, శ్రీ దేవర్, శ్రీ ఫెర్నాండెజ్ (మనీలాలో యు. ఎ. ఎ. సేల్సు మేనేజరు), శ్రీ హూల్ చిన్‌సింగ్, శ్రీ లీ టెర్ హై, శ్రీ ఎదిద్దిన్ ఖజ్జే, కెప్టెన్ అదెల్ తఫిక్.

విమాన సిబ్బందిపేర్లు: పైలట్ కెప్టెన్ మహమ్మద్ ఎల్ కీరా, ఫ్లయిట్ ఆఫీసర్ ఇబ్రహీమ్ నబిల్‌రుస్తం, రేడియో ఆఫీసర్ ఆనిస్‌హనన్, ఫ్లయిట్ ఇంజనీర్ మహమ్మద్ మెగాబ్, ఎయిర్ హోస్టెస్ అయిషా ఇబ్రహీమ్ నయ్యు, ఎయిర్ హోస్టెస్ గౌసా అబ్దుల్లా, స్టీవర్డ్ హబీబ్ ధౌలే, స్టీవర్డ్ ఇబ్రహీమ్ కల్‌కుస్టీదీన్.

ప్రమాదాన్ని గూర్చి విచారణ

నిన్న తెల్లవారు జామున శాంతాక్రుజ్ విమానాశ్రయానికి సుమారు 10 మైళ్ళు వాయవ్యంగా మాహ్ ద్వీపానికి ఆవల యునైటెడ్ ఆరబ్ ఎయిర్ లైన్స్ కామెట్ విమానం సముద్రంలో ఎందుకు కూలిపోయిందో విచారణ జరిపించాలని భారత ప్రభుత్వ పౌరవిమానశాఖ నిశ్చయించినట్లు ఈవేళ అధికారరీత్యా తెలిసింది.

ప్రమాదం జరిగినచోటకువచ్చి విచారణ జరిపేందుకు భారత ప్రభుత్వ పౌరవిమానశాఖ ఎయిర్‌సేఫ్టీ డైరెక్టరు శ్రీ వై. బి. మాల్హోత్రా ఈసాయంత్రం న్యూఢిల్లీనుంచి బాంబాయి వస్తారు.

మంగుళూరు రేవు అభివృద్ధి

ప్రభుత్వం శ్రద్ధ:

బెంగుళూరు, జూలై 27: మంగుళూరు రేవు అభివృద్ధి, హాసన్–మంగుళూరు రైలు మార్గ నిర్మాణ విషయాలలో కేంద్ర ప్రభుత్వము చాలా శ్రద్ధ వహించి వున్నదని కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

మంగుళూరు రేవు ప్రాజెక్టు విషయాన్ని ప్రణాళికా సంఘం సమీక్షించి కూలంకషంగా పరిశీలిస్తుందని వార్తాపత్రికలలో వెలువడిన వార్తలను ఆధారం చేసుకొని పత్రికలవారు మొత్తంమీద జాతీయ ప్రణాళికకు తగినట్లుగా రైల్వేలఅభివృద్ధి ప్రణాళిక వుండాలని సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు.

బళ్ళారి, హాస్పేట ప్రాంతాలనుండి కార్బన్ ద్వారా ఇనుప ఖనిజం ఎగుమతి అభివృద్ధిచేయాలని ప్రభుత్వం అభిమతమని, గనుక ఇనుప పనిబాన్ని రవాణా చేసే విషయంలో రైల్వేప్రోత్సాహం పెంచబడుతున్నదని ఆయన అన్నారు.

నాగప్రాంతంలో అభివృద్ధి కృషి

ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

గౌహతి, జులై 28: నాగాప్రాంతంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి శాంతి భద్రతల పరిస్థితి చాలా మెరుగైనదని, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రభుత్వంలో ప్రజలు సంపూర్ణంగా సహకరిస్తున్నారని నాగరాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధొకరు నేడిక్కడ పీ. టి. ఐ. విలేఖరితో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికృషిలో పాల్గొనాలనే ఆసక్తి ప్రజలలో ఇనుమడించిందని, ప్రభుత్వానికి సహాయపడేందుకు ప్రజలు అత్యధిక సంఖ్యలో ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు

"వివిధ రంగాలలో శీఘ్ర అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం అనేక కార్య క్రమాలను తలపెట్టింది. అయితే ఇప్పుడు ఆహారం విషయంలో స్వయంసమృద్ధికి యావచ్ఛక్తిని వినియోగించి పాటుపడుతున్నది. సాంకేతిక ప్రవీణులు తగినంతమంది లేనందువల్ల ముఖ్యంగా ఇంజనీర్లు కొరవడినందువల్ల అభివృద్ధికృషి కొంత కుంటుపడింది. వైద్యుల కూడా తక్కువగానేవున్నారు. విద్యారంగంలో అభివృద్ధి సంతృప్తికరం. రాష్ట్రప్రజలలో విద్యాభిలాష పెరుగుతున్నది" అని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

పాక్ సైన్యం

గౌహతి, జులై 28: భారత్ పాకిస్తాన్ సరిహద్దులో, ముఖ్యంగా అస్సాంలోని కచార్, ఖాసీ, జైంటియాహిల్స్ జిల్లాల ప్రాంతాలలో పాకిస్తాన్ తన పాయుధదళాలను కేంద్రీకరిస్తున్నట్లు వార్తలు అందుతున్నవని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలాప్రసాద్ చాలిహా నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీ నెహ్రూతో చర్చలకై మధ్యాహ్నం న్యూఢిల్లీకి బయలుదేరివెళ్లేముందు ఆయన విలేఖరులతో ముచ్చటిస్తూ సరిహద్దుకు చేరువలోనే పాకిస్తానీలు కందకాలు త్రవ్వుతున్నట్లు అపరంపరాగా మాటుచోటులు ఏర్పాటు చేసుకొంటున్నట్లు కూడా తెలియవచ్చిందన్నారు.

ఇది తమను తీవ్రంగా కలవరపరచిందన్నారు.

భూమి శిస్తు చట్టంపై హైకోర్టులో రిట్ దరఖాస్తు

న్యాయమూర్తి అనుమతి: దరఖాస్తుదార్ల భూమిపై వసూళ్లు నిల్చుదల

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 28: 1962 ఆంధ్రప్రదేశ్ భూమి శిస్తు (అదనపు మదింపు) చట్టం చెల్లనేరదంటూ చిత్తూరు జిల్లాలోని చెంబేడు వాస్తవ్యులు శ్రీ కె. వెంకట సుబ్బయ్య, మరో నలుగురు పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణనాయర్ దళుల పరచుకున్నారు.

దరఖాస్తుదారులు తమ భూములు రద్దు చేయబడిన జమీలలో ఉన్నాయని, 6 లేక 7 ఏళ్ళ క్రితం ఆ భూములను పరిశీలన చేసి, నేల సారాన్నిబట్టి భూమి శిస్తును నిర్ణయించారని తెల్పారు, కొత్త చట్టాన్ని అనుసరించి నేలసారం, నీటుకు పన్ను ఇచ్చుకోగల శక్తి ఉన్నదీ లేనిదీ, వీటిపైగాక, వాని కున్న నీటి పారుదల ఆధారాన్నిబట్టి అదనపు పన్ను వేస్తున్నారు. ఇది రాష్ట్రంలో భూమి శిస్తును నిర్ణయించే సంప్రదాయ పద్ధతికి విభిన్నంగా ఉన్నదని, రాజ్యంగంలోని 14 వ సూత్రాన్ని కూడా ఉల్లంఘిస్తున్నదని, ఎక్కువ సారవంతంగాఉన్న భూములకు అనుకూలంగాను, తక్కువ సారవంతంగాఉన్న భూములకు భారంగాను ఈ పన్ను పడుతున్నదని దరఖాస్తుదార్లు ఆరోపించారు.

వారి మాగాణి భూములపై అదనపు మదింపు శిస్తు వసూళ్ళను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని న్యాయమూర్తి ఉత్తర్వు నిచ్చారు.

ఫిర్యాది తరఫున న్యాయవాది శ్రీ పి. ఏ. చౌదరి వాదించారు.

ద. ఆఫ్రికా విభజన

వెర్‌వోర్డ్ ప్రభుత్వం కొత్త ఎత్తుగడ

కైరో, జులై 28: జాతివివక్షణ విధానాన్ని అనుసరిస్తున్న దక్షిణాఫ్రికా ప్రభుత్వం దేశాన్ని విభజించి, తెల్ల జాతివారికి, నల్లజాతివారికి ప్రత్యేక రాజ్యాలు ఏర్పాటు చేయ్యాలని ప్రయత్నిస్తున్నట్లు ఇక్కడ ఆఫ్రికా నాయకులకు అందుతున్న సమాచారం తెల్పుతోంది.

జాతి వివక్షణ విధానంపట్ల ఒకపక్క అంతర్జాతీయ ప్రతిఘటన నానాటికి తీవ్రతరం అవుతున్న సమయంలో ఆఫ్రికా రాజ్యాలు అన్నిటినుంచి, కొన్ని ఆసియా రాజ్యాలనుంచి వత్తిడి ఎక్కువ అవుతున్నందువల్ల దేశంలోని శ్వేత జాతివారికోసం ప్రత్యేక రాజ్యం ఒకటి ఏర్పాటు చెయ్యాలని దక్షిణాఫ్రికా ప్రభుత్వం తెగించిన్నట్టు చేస్తోందని ఈ వార్తలు తెల్పుతున్నాయి.

ప్రధాని శ్రీ హెన్రిక్ వెర్‌వోర్డ్, ఆయన మంత్రివర్గం ఈ విభజన పథకాన్ని ఆమోదించినట్లు తెలస్తోంది. అయితే ఆఫ్రికానర్ ప్రజలను ఇందుకు ఒప్పించటమే గడ్డుసమస్యగా ఉంది.

నమిబియాలో దాని వెలుపలకూడా జాతి వివక్షణ విధానానికి వ్యతిరేకమైన వాదం ఆసియా – ఆఫ్రికా రాజ్యాలలో బలపడుతున్నందున దక్షిణాఫ్రికా ఈ కొత్త ఎత్తువేసిందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇటీవల అడ్డీస్ అబాబాలో జరిగిన అఖిల ఆఫ్రికా అధినాయక సమావేశం దక్షిణాఫ్రికాకు విమోచనం కలిగించేందుకు పాటుపడాలని కఠినం కట్టుకున్నది. ఈ సమావేశ ఫలితంగా తొమ్మండుగురు సభ్యులతో విచ్ఛిన్నమైన ఒక సంఘం ఇదుకుగాను అవసరమైతే బలప్రయోగానికికూడా వెనుకాడ్యరాదని నిశ్చయించింది.

దక్షిణాఫ్రికాలో బహిరంగంగా పోరాటం జరపటానికి దరిమిలా పెక్కు ఆఫ్రికా రాజ్యాలలో గెరిల్లాలకు శిక్షణ గరుపుతున్నారని వార్తలు అందాయి.

దక్షిణాఫ్రికాలో 40% భూమిని 90 లక్షల మంది రంగుజాతివారికి, 60% భూమిని 30 లక్షల మందికి ప్రత్యేకించాలని వెర్‌వోర్డ్ పథకం మూడిచున్నట్లు తెలస్తోంది.

ఎడ్వర్టయిజింగ్ క్లబ్

మద్రాసు, జులై 28: క్లారియన్ ఎడ్వర్టయిజింగ్ కంపెనీ మానేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎన్. బెనర్జీ వీడ్వర్టయిజింగ్ క్లబ్ (మద్రాసు)లో 'మాస్ కమ్యూనికేషన్' (ప్రచారం) గురించి మాట్లాడారు. భారత దేశంలో పరిస్థితులనుబట్టి ప్రచారం చాలా కష్టమయిన పని అనీ, అయినప్పటికీ సాంఘిక, ఆర్థిక అభివృద్ధికోసం వీటి సాధనములను ఇంకా విరివిగా వినియోగించటం అవసరమనీ బెనర్జీ చెప్పారు.

శ్రీ ఆర్.కె. స్వామి అభినందనంతో సభ ముగిసింది.

ఉక్కు కంట్రోలర్ ఆఫీసుకు సీళ్ళు

అహమ్మదాబాద్‌లో అవినీతి ఆరోపణ

అహమ్మదాబాద్, జులై 27 పోలీసులు హఠాత్తుగా అర్ధరాత్రివేళ యిక్కడి ఇనుము ఉక్కు కంట్రోలర్ కార్యాలయంపై దాడిచేసి సీళ్ళు వేశారు.

కంట్రోలర్ సోమై వసతి భవనాన్ని, కొందరు గుమాస్తాల, ఇన్‌స్పెక్టర్ల ఇళ్ళను సోదాచేసి కొన్ని పత్రాలు పట్టుకొన్నారు.

కొన్ని లక్షల రూపాయల సిమెంట్, గ్రిల్ తప్పుడు పర్మిట్లు జారీ చేసినట్లు, ఉక్కు, సిమెంటు పంపిణీలో అక్రమాలు పాగించినట్లు అవినీతి నిరోధకశాఖనుంచి వర్తమానంలాగా స్వీకర్య తీసుకోబడింది.

చిన్న ఉద్యోగులలో కొందరికి స్కూటర్లు, రేడియోలు, స్వంత ఇళ్ళు వున్నవట.

సింగరేణిగనులలో హెచ్చుగా ఉన్న ఉత్పత్తిఖర్చు పైదర్యాప్తు

ఉన్నతాధికారసంఘ నియామకానికి అంచనాలసంఘం సిఫార్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 28: సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తి ఖర్చు అధికంగా ఉండటానికి గల కారణాలేమిటో పరిశీలించి, యీ వ్యయాన్ని, యితర బొగ్గుగనుల ఉత్పత్తి వ్యయంతో సమాన స్థాయికి తీసుకొనిరావటానికి తగు సూచనలు చేసే నిమిత్తం ఉన్నత స్థాయిలో ఒక సాంకేతిక సంఘాన్ని గాని, లేక బొగ్గు ఉత్పత్తి విషయాల్లో అనుభవజ్ఞుడైన ఒక విదేశీ నిపుణ్ణి గాని నియమించాలని, సింగరేణి బొగ్గు గనులపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియమించిన అంచనాల సంఘం తమ నివేదికలో సిఫార్సు చేసింది. సింగరేణి బొగ్గు గనుల అధికారులు, ఉత్పత్తి మొత్తాన్ని హెచ్చించటానికి బోలెడంత ధనవ్యయంతో పెద్దపెద్ద పథకాలు తలపెట్టిన యీ సమయంలో యిది అత్యావశ్యకమని యీ సంఘం నూచించింది.

శ్రీ టి. వి. రాఘవులు అధ్యక్షులుగా వ్యవహరించిన యీ అంచనాల సంఘం, తమ నివేదికను శాసనసభకు సమర్పించింది.

ఈ సంఘం యొక్క సిఫార్సుల సారాంశం:

కంపెనీ నాల్గవ ప్రణాళికకు బాగా ముందుగానే పథకాలు వేసుకొని, అభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించేందుకువీలుగా దక్షిణాది రాష్ట్రాలమొత్తం అవసరాలను ముందుతెలుసుకోవాలని యీ సంఘం సిఫార్సుచేసింది.

అధికారులకు బోనస్ చెల్లించే విషయాన్ని యీ క్రింది అంశాలదృష్ట్యా పరిశీలించవలసినదిగా అంచనాల సంఘం డైరెక్టర్లమండలిని కోరింది.

1. సింగరేణి బొగ్గుగనులలోను, ప్రభుత్వ వ్యాపార రంగాలలోని యితర బొగ్గుగనులలోను కనుపిస్తున్న వివిధ తరగతి అధికారుల వేతన ప్రమాణాలు, 2. వ్యాపార, ప్రభుత్వరంగాల్లోని యితర బొగ్గుగనులలో పనిచేస్తున్న అధికారులు బోనస్‌కు అర్హులా? కాదా? 3. బొగ్గుగనులలో పనిచేసే అధికారులకు బోనస్ చెల్లించవలసిన పట్టబడ్డం ఎందుకు చేయకూడదు 4. సింగరేణి బొగ్గుగనులలో ఉత్తరోత్తరా పనిచేసే అధికారులకు బోనస్ చెల్లింపును నిలిపివేసే పక్షంలో ఎక్కువ అర్హతలు గలవారు అనుభవజ్ఞులు అయిన సాంకేతిక సిబ్బంది లోపిస్తుందా? అట్లా అయితే కంపెనీ ఉత్పాదకతకుకాపాడే ఎలాంటి పరిణామాలు వచ్చే దీ మొదలైన విషయాలను గమనించి...బోనస్‌విషయాన్ని పరిశీలించాలని సంఘం బోర్డుకు సిఫార్సు చేసింది.

గుడిసెలస్థానే పక్కాయిళ్లు

సాధ్యమైనంత త్వరలో గుడిసెలస్థానే పక్కాం నివాస గృహాలను నిర్మించాలని, గనుల పరిసరాల్లోని శీతోష్ణపరిస్థితులు గుడిసెల నివాసానికి ఎంతమాత్రం అనుగుణంగాలేవనీ యీ సంఘం యింకో సిఫార్సు చేసింది.

పోర్టర్స్ సామాగ్రిని భద్రతంగా నిలవ చేయటాన్ని నిరుత్సాహపరచాలని అంచనాల సంఘం కంపెనీ యాజమాన్యానికి ఒక సూచన చేసింది.

కంపెనీలో రు 300/ లోపుకు ఉద్యోగాలకు నియామకాలుచేసే విషయంలో సెలెక్షన్ కమిటీగా వ్యవహరించేందుకు డైరెక్టర్ల బోర్డుమంచి ఒక ఉపసంఘాన్ని నియమించాలనీ, మేనేజింగ్ డైరెక్టర్‌పదవి, జనరల్ మేనేజర్‌పదవి విలీనంచేసి, ప్రస్తుత జనరల్ మేనేజరును డైరెక్టర్లలోర్డులో ఒక డైరెక్టరునుచేస్తూ కంపెనీకంతటికీ పెద్దఅధికారిగా సాధ్యమైనంతత్వరలో నియమించవచ్చుననీ, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, సింగరేణి బొగ్గుగనుల కంపెనీ డైరెక్టర్లబోర్డు అధ్యక్షపదవి భారాన్ని తప్పించి ఆయన స్థానంలో పూర్తికాలం పనిచేసే తగు అధికారవ్యక్తిని వీలైనంత త్వరలోనే నియమించాలనీ, పరిశ్రమ సంచదారఫ్యాక్టరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్డురవాణా సంస్థల పద్ధతిలో ఆనధికార ఉద్యోగిని అధ్యక్షుడుగా నియమించటంద్వారా డైరెక్టర్లబోర్డును పునర్వ్యవస్థీకరించాలనీ, అంచనాలసంఘం సిఫార్సుచేసింది.

ప్రభుత్వ కంపెనీల, కంపెనీ పురోగతికి సంబంధంలేని ఆపోసిషనన్లను, వారి పదిక లక్ష, పార్టీలకు, వ్యక్తులకు విరాళాలు యివ్వటానికి ప్రోత్సహించేందుకు అంచనాలసంఘం నిషేధాన్ని వ్యక్తంచేసింది.

శాసనసభలో ప్రశ్నోత్తరాలు:

గ్రామాలలో వినియోగ దార్ల సహకారసంఘాలు

రాష్ట్రప్రభుత్వం ఆలోచన: ఏలూరు సహకారబ్యాంకు అవస్థపై వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జులై 28: గ్రామాలకు కూడా వినియోగదారుల సహకార సంఘాలను నెలకొల్పే ప్రతిపాదన ఉన్నదనీ, ఈ పనిని ఇప్పుడు వున్న గ్రామీణ సహకార సంఘాలకు అప్పగించేవిషయం ప్రభుత్వం పరిశీలనలోవున్నదని శ్రీ కె. బి. నరసన్న ప్రశ్నకు నేడు శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సమాధానం చెప్పారు.

ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన వినియోగదార్ల సహకారసంఘాలు ఒక్క నాన్–గజెటెడ్ ఉద్యోగులకు మాత్రమే పరిమితం కాదని, ఉపాధ్యాయులుకూడా సభ్యులుగా చేరవచ్చనీ శ్రీ శ్రీరామమూర్తి చేసిన మరొక ప్రశ్నకు సమాధానంగా ఆర్థికమంత్రి తెలియజేశారు.

అయితే కేంద్రఉద్యోగులు వీటిలో చేరేవీలులేదని మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

ఈ నిమయములో ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయులసంఘం గత ఫిబ్రవరిలో చేసిన సూచనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నదని కూడా ఆయన చెప్పారు.

వైద్యప్రజారోగ్యశాఖల విలీనం

ప్రభుత్వం ఉలోచన

వైద్య ప్రజారోగ్య శాఖలు రెంటినీ విలీనంచేసి ఒకశాఖగా ఏర్పాటుచేసే ప్రతిపాదన రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో వున్నదని నేడు శాసనసభలో శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రశ్నకు ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ సమాధానం చెప్పారు. ఈ రెండింటిని కల్పాలని భారతప్రభుత్వం సూచించినదని అనుబంధ ప్రశ్నకు ఆయన జవాబు చెప్పారు.

జాతీయ క్రమశిక్షణ పథకం

9–16 ఏండ్ల మధ్య విద్యార్థులందరికీ వర్తించే జాతీయ క్రమశిక్షణ పథకాన్ని కేంద్రం రూపొందించవచ్చని, దీనిని నిర్బంధం చేసేవిషయం ఇంకా కేంద్రప్రభుత్వ పరిశీలనలో వున్నదని, ఈ పథకాన్ని మహరాష్ట్రంలో 1963–64 సంవత్సరంలో అమలుచేస్తామని శ్రీ బి. శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు జవాబుగా విద్యామంత్రి శ్రీ సి. వి. జి. రాజు చెప్పారు.

ఆర్టు గ్యాలరీని, పాఠశాలను స్వాధీనం చేసుకోడానికి 1962–63 సంవత్సరంలో కేటాయింపు చేసినమాట నిజమేనని, ఇంకా వీటిని స్వాధీన పరుచుకోలేదని శ్రీ సర్వేశ్వరరావు ప్రశ్నకు విద్యామంత్రి సమాధానం ఇచ్చారు.

ఏలూరు కేంద్ర సహకార బ్యాంకు

ఏలూరుకేంద్రసహకార బ్యాంకుకు గతమూడు సంవత్సరాలనుంచి కొన్నిలక్షల రూపాయలు బకాయిలు వున్నట్లు శ్రీ సత్యనారాయణ ప్రశ్నకు ఆర్థికమంత్రి సమాధానం ఇచ్చారు.

1960–61 అనుక్రింద 17 లక్షల 55 వేల రూపాయలు, 20 వేల వడ్డీ; 1961–62 లో రు 19 లక్షల 23 వేలు అసలు, 30 వేలవడ్డీ; 1962–63 లో రు. 64 లక్షల 94 వేలు అసలు బకాయి వున్నదని ఆయన చెప్పారు.

పెద్దపట్టణాల అభివృద్ధికి కృషి

విశాఖపట్నం, విజయవాడ హైదరాబాదు, సికింద్రాబాదు, వరంగల్లు, గుంటూరు, కొత్తగూడెం పట్టణాలకు బృహత్పణాళికలు రూపొందించేందుకు 1961–62 లో రెండు లక్షల రూపాయలు, 1962–63 లో రు 4 లక్షల 25 వేల కేంద్రప్రభుత

శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో పనివారి సయోధ్య

శ్రీకాకుళం ఎం. పి. విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, జూలై 27: జాతీయ కార్మికుల సమాఖ్యతాలూకు ఆంధ్ర స్థానిక పురపాలకమండలి శ్రీకాకుళం విభాగం జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పోలాకి సూర్యనారాయణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని జరిపింది. జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది.

సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ బొడ్డపల్లి రాజగోపాలరావు ఎం.పి. (శ్రీకాకుళం సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షుడు), శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పనివారలమధ్య పి. పి. లు రావటం సమ్మెలకు దారితీసి శ్రీకాకుళం ప్రజలు ఇబ్బందిని కల్గిస్తున్నారనీ తెల్పారు. పరస్పర సహకారానికి వారు విజ్ఞప్తి చేశారు. 1950 లో శ్రీకాకుళం జనాభా 20 వేలు ఇప్పుడా సంఖ్య రెట్టింపు పెరిగినప్పటికీ అప్పటి 135 మందే పనిచేస్తున్నారనీ వారికి పరికరాలనుకూడా సరఫరా చేయకుండా పని చేయమంటున్నారని ప్రదేశ్ కార్యార్థి శ్రీ కోటగిరి వీరయ్య వివరించారు. పురపాలక సంఘసభ్యులు శ్రీ ఇప్పిలి సత్యనారాయణ, శ్రీ దంగేటి గణపతి ప్రసంగించారు.

శ్రీకాకుళం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

శ్రీకాకుళం పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ మాటూరు రామారావుపై శాసనీయబడిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని శ్రీకాకుళం ఆర్. డి. ఓ. శ్రీ అక్బర్ అలీఖాన్ పురపాలక సంఘసభ్యులందరికీ అందజేశారు. గరివిడిలో 24 వ తేదీన జరిగిన సమావేశంలో 15 మంది పురపాలకసభ్యులు సంతకం చేసిన విశ్వాసరాహిత్య తీర్మానం ఆర్. డి. ఓ. కు సమర్పించబడింది. ఈ తీర్మానానికి శ్రీ మాటూరు పాంబమూర్తి, శ్రీ సిహెచ్. సుబ్బారావు విరువ తెల్పారు పురపాలక సంఘ సమావేశాన్ని ఆగస్టు 21 వ తేదీన జరుపుతారు. గత 18 నెలల్లో శ్రీకాకుళం పురపాలకాధ్యక్షులపై మొత్తం మూడుసార్లు విశ్వాసరాహిత్య తీర్మానాలు తేవడియబడ్డాయి. ఇదివరలోని అధ్యక్షులు శ్రీ పి. సూర్యనారాయణ, శ్రీ జి. సూరన్న తమపై విశ్వాసరాహిత్య తీర్మానాలు తేవడియగానే రాజీనామా యిచ్చారు.

కలెక్టరు సలహా

శ్రీకాకుళంలో పంచాయతి సమితుల ప్రెస్మెగన్ కాంట్రాక్టులో సుద్దోళనపై మాట్లాడుతూ కలెక్టరు, శ్రీ ఎస్. కె. మురళీధరరావు మంచి ప్రయోజనాన్ని పొందటానికి సరియైన లెక్కలను సేకరించటం అవసరమని తెల్పారు. ఈ సేకరణలో జాప్యాన్ని తగ్గించుకోవాలని వారు సూచించారు.

కుమారి రేవతి నృత్య ప్రదర్శన

మద్రాసు, జూలై 28: విన్న సాయింత్రం మౌంట్‌రోడ్‌లోని పిల్లల థియేటరులో కుమారి టి. వి. రేవతి భరతనాట్య అరంగ్రేటం జరిగింది. సీనియర్ కుమారి రాగిణి అధ్యక్షత వహించారు. పలువురు కళాభిమానులు విచ్చేశారు.

ప్రార్థనానంతరం అలరిప్పు, జతిస్వరం, శబ్దం, వర్ణం, శివతాండవం, తిల్లాన వగైరా వివిధ పదములను కుమారి రేవతి అభినయించింది. అన్నిటిలోకి 'శివతాండవ' నృత్యం ప్రేక్షకులను బాగా ఆకర్షించింది. కుమారి రాగిణి ఆ బాలికకు యోగ్యతాపత్రాన్ని అందజేశారు. ముక్కుదు బాగా రాణించగలదని ఆశీర్వదించారు. ఈ బాలిక వయస్సు సుమారు 12 సం॥ శ్రీ టి. వి. రామన్ కుమార్తె. శ్రీ నరసన్న గాన విలయం డైరెక్టరు శ్రీమతి కె. లత 89 వ శిష్యురాలు. బాలిక నృత్యమునకు శ్రీమతి శకుంతలా రామచంద్రన్ గాత్రం, వక్కగా సమకూరింది. కుమారి వేదవల్లి కృష్ణస్వామి అలంకరణలు నిర్వహించారు.

"మహారథికర్ణ" —నాటక ప్రదర్శన

మద్రాసు, జూలై 29: చెన్నపురి ఆంధ్ర మహాసభ వారు నిన్నరాత్రి 'మహారథి కర్ణ' నాటకాన్ని ప్రదర్శించారు. మహాభారతగాథలో కర్ణునికి సంబంధించిన వివిధ ఘట్టములు ఇందుకూర్చబడినవి. ఎస్. ఐ. ఎ. ఎ. హాలులో జరిగిన ఈ ప్రదర్శనకు పెక్కుమంది ప్రేక్షకులు వచ్చారు.

కర్ణుడుగా శ్రీ వేమూరి రామయ్య తమ పాత్రను గంభీరంగా పోషించారు. వారి నటనా కౌశలము, ఉచ్చారణ స్పష్టత కళాభిమానులను బాగా ఆకర్షించినవి. కృష్ణపాత్ర ధరించిన శ్రీమతి ఎ. కమలాదేవి సమయోచిత నటనా నైపుణిని ప్రదర్శించి ప్రేక్షకుల మెప్పు పొందారు. ఇంకా అర్జునుడుగా ఆర్. నారాయణస్వామి, పరశురాముడుగా యు. అన్నపూర్ణయ్య, ఇంద్రుడుగా టి. సుబ్రహ్మణ్యం కుంతిగా శ్రీమతి అన్నపూర్ణమ్మ, దుశ్శాసనుడుగా కె. వి. భీమసేనరావు ప్రభృతులు యథోచితంగా నటించారు. కర్ణుడు, కృష్ణుడు, పాడిన పద్యాలు ప్రేక్షకుల ప్రశంసలు పొందినవి. మిగతా వారిచేత పద్యాలు పాడించకుండా వుంటే నాటకం నిసుగు కలిగించి వుండేది కాదు. పద్యాల సంఖ్యకూడా తగ్గించితే ఇంకా బాగుండేది. ఈ నాటకాన్ని శ్రీ పి. వి. కృష్ణమూర్తి రచించారు. పెట్టింగులవట్ల ఇంకా విక్కువ శ్రద్ధవహించ వుండవలసింది.

విద్యారంగంఖర్చులో కోతరద్దుకు విజ్ఞప్తి

రాష్ట్రపతికి విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 28: ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తూ శాసన పరిషత్తు సభ్యులు ఎనమండుగురు శ్రీయుతులు డి. వి. సుబ్బశాస్త్రి, పి. వంశీంగరావు, డి. ఎస్. సుబ్రహ్మణ్యం, పి. శ్రీరామ మూర్తి, ఎస్. రామకృష్ణయ్య, కూర్మాచార్యులు, సి. హెచ్. లక్ష్మయ్య, వి. పి. రాఘవాచారి నిన్న రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి, డాక్టరు రాధాకృష్ణన్‌ను దర్శించి తృతీయ ప్రణాళికలో విద్యారంగానికి తగ్గించిన రు 50 కోట్లను తిరిగి ప్రవేశపెట్టటానికి రాష్ట్రపతి తమ పత్నేవలను వినియోగించాలని కోరారు.

ఈ కోతవల్ల దేశం మొత్తంమీద విద్యాభివృద్ధి కుంటుపడుతున్నదని ముఖ్యంగా ఇది ఇర్బంధ ప్రాథమిక విద్యా కార్యక్రమంపై దెబ్బ తీస్తున్నదని వారు తెల్పారు.

కేంద్రం కోతవిధించిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై తన ఖర్చును సుమారు రు 5 కోట్లకు తగ్గించిందని వారు విన్నవించారు.

వేదశాస్త్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తూ సంస్కృత అధ్యయనానికి, పరిశోధనకు సౌకర్యాలను పెంచాలని వారు కోరారు.

భాషా పండితులకు పాఠశాలలు, కళాశాలల్లో ఇతర పాశ్చాత్యశాలు బోధించే ఉపాధ్యాయులు, లెక్చరర్లకిచ్చే హోదాను వేతనాలను యివ్వాలని వారు విజ్ఞప్తిచేశారు.

ఈ సమావేశం 15 నిమిషాలపేపు జరిగింది. రాష్ట్రపతి వారి విజ్ఞప్తిని సానుభూతితో విన్నారు. సంస్కృతం, భారతీయ కళల విషయంలో పరిస్థితి పదేళ్ళక్రితం నాటి కన్నా ఎప్పుడు బాగా మెరుగయ్యిందని ఉపకార వేతనాలు యివ్వటంవంటి అనేక మార్గాల ద్వారా సంస్కృత అభ్యసనానికి, కళాకారులకు ప్రోత్సాహం యివ్వబడుతున్నదని రాష్ట్రపతి తెల్పారు.



మేరీలాండ్ (అమెరికా) లోని కాంబ్రిడ్జిలో నిరసనప్రదర్శనలు చేస్తున్న నీగ్రోలను జాగ్రత్తగా వ్యవహరించమని రాష్ట్రపోలీసులు బెదిరిస్తున్నప్పుడు తీసిన ఫోటో. —యు. పి. ఐ.

అమలాపురం క్లబ్ నూతన కార్యవర్గం

అమలాపురం, జూలై 25: సబార్డినేట్ జడ్జి శ్రీ కె. ఎం. కృష్ణమూర్తి అధ్యక్షతన గత ఆదివారం జరిగిన స్థానికక్లబ్ సమావేశంలో 1963–64 సంవత్సరానికి క్రింది వారిలో నూతన కార్యవర్గం ఎన్నుకోబడినది

శ్రీయుతులు జె. జగన్నాథరావు (అధ్యక్షుడు), ఖుల్లి అబ్బాయి, ఎం. ఎ. ఖాన్ (కార్యదర్శులు), కె. ఎం. పోలకట్ (సహకార దర్శి), కె. ఎం. కృష్ణమూర్తి, బి. నరసింగరావు, ఎ. పేరిశాస్త్రి (డైరెక్టర్లు.)(స్వ.వి.)

అత్యావసరపరిస్థితి ఇంతలో తొలగదు

శత్రుప్రమాదం ఇంకా తీరలేదని రక్షణమంత్రి విశదీకరణ

బెంగుళూరు, జూలై 27: దేశంలోని అత్యవసర పరిస్థితి విషయంలో ప్రమత్తతాభావం ఎంతమాత్రం తగదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ హెచ్చరించారు. ఈపరిస్థితిని సృష్టించిన సమస్యలు యింకా పరిష్కారం కాలేదని చెప్పుతూ అత్యవసర పరిస్థితిని ప్రకటించినికి బాధ్యురాలైన దేశం మనవట్ల యింకా ద్రోహబుద్ధితోనే ఉన్నదని, జలహల్లోని వైమానికశిక్షణ కేంద్రంవద్ద వైమానికబలపోస్టుల నుద్దేశించి ప్రసంగిస్తూ రక్షణమంత్రి తెలిపారు.

రక్షణబలాల్లోని ఉద్యోగులు సుశిక్షిత బుద్ధితోను, జాగరూకతతోను వ్యవహరించాలని హెచ్చరిస్తూ వారిబుద్ధి మాక్షిత్వజనకు ప్రభుత్వానికి దేశాన్ని రక్షించటంలో మంచి ప్రోత్సాహాన్ని బలాన్ని యిస్తుందని శ్రీ చవన్ చెప్పారు. వివిధ భాషలు, రాష్ట్రాల ప్రజలతో వ్యవస్థీకరించబడిన భారత సైన్యం జాతీయ ఐక్యతకు, ఏకీకరణకు గొప్పతార్కాణమని ఆయన తెలిపారు.

మన అభ్యున్నతి, సాంకేతిక అభివృద్ధి, సాంకేతిక నిపుణులమీద చాలావరకు ఆధారపడి ఉన్నదన్నారు.

భారత్ ఎలక్ట్రానిక్స్‌పద్ద రాడార్ల సందర్శనం

రక్షణమంత్రి, జలహల్లి వద్దగల పదాతి శిక్షణ పాఠశాలలు, వైమానిక బలసాంకేతిక కళాశాలలను దర్శించారు. వివిధ విభాగాల్లోను యివ్వబడుతున్న శిక్షణను ఆయన ఎంతో ఆసక్తితో గమనించారు.

తరువాత శ్రీ చవన్ భారత్ ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని చూచారు. రక్షణశాఖ శాస్త్రీయ విషయాల సలహాదారు డా. మారిభగవంతం, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. వి. బలిగ ఆయన వెంట ఉండి ఫ్యాక్టరీలోని వివిధ విభాగాలకు వివరించి చెప్పారు. ఫ్యాక్టరీలో యిప్పుడు తయారీలో ఉన్న రాడార్‌ను గూడా ఆయన చూచారు. స్విట్జర్లాండ్ సంస్థ కాంట్రాక్ట్స్‌తో కుదుర్చుకున్న ఒక ఒప్పందాన్ని అనుసరించి యీ రాడార్లు యిక్కడ తయారవుతున్నాయి.

వీటిలో కొన్నిటికి త్వరలో సైన్యానికి సన్నయి చేస్తారు. భారత్ ఎలక్ట్రానిక్స్ తయారు చేస్తున్న ట్రాన్సిస్టర్లు, రేడియో వాల్వులు, ట్రాన్సిస్టర్‌లను గూడా ఆయన చూచారు.

తరువాత ఏరోనాటికల్ అభివృద్ధిసంస్థను గూడా రక్షణమంత్రి తనిఖీచేశారు.

ఈ ఉదయం రక్షణమంత్రి, హిందూస్థాన్ విమానాల ఫ్యాక్టరీని సందర్శించారు. డా. భగవంతం, ఎయిర్ వైస్ మార్షల్ గోముల్‌లు ఆయనవెంట వెళ్లారు.

రక్షణమంత్రి శ్రీ చవన్ రాత్రి యిక్కడ, జాతీయరక్షణ నిధిసంఘం తాలూకు మైసూర్ సంఘంతో మాట్లాడుతూ ప్రజలు తమ మాతృదేశాన్ని రక్షించటానికిద్రుడనిశ్చయంతో ఉన్నంతవరకు భారత సరిహద్దుల్లో ఏస్థైర్యాలు కేంద్రీకరింపబడుతున్నంటికి ప్రజలను భయపెట్టలేవని నొక్కివక్కాణించారు.

విశాఖపట్నంలో పోలిస్టిరన్ పరిశ్రమ

3 కోట్ల పెట్టుబడితో స్థాపనకు శ్రీరాం మిల్సు లిమిటెడ్ ఆలోచన

హైదరాబాదు, జులై 28: విశాఖపట్నంవద్ద మూడు కోట్ల రూపాయల పెట్టుబడితో పోలిస్టిరన్ పరిశ్రమను నెలకొల్పడానికి హిందూస్థాన్ పోలిమియర్ అన్న పేరుతో ఒక సంస్థను బొంబాయిలోని శ్రీరామ్ మిల్సు లిమిటెడ్‌వారు రిజిష్టరు చేశారని, దానిని ఒక ఆంగ్లేయ సంస్థ సహకారంతో నెలకొల్పదలచారని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీ బి. శ్రీరామమూర్తి వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ విషయంలో ఇంతవరకు జరిగిన కృషిని వివరిస్తూ ముఖ్యమంత్రి ఇల్లా అన్నారు: "విశాఖపట్నంలో యీ సంస్థ 335 ఎకరాల స్థలాన్ని సేకరించింది. ఈఫ్యాక్టరీఅవసరమైన పరికరాలను, యంత్రాలను దిగుమతి చేసుకునేందుకు లైసెన్సు దరఖాస్తు చేసినట్లు కూడా తెలుస్తున్నది. ఈ సంస్థ అప్పుడే 2 కోట్ల 36 లక్షల రూపాయలు మేరకు విదేశీద్రవ్యపు బుణాలను సేకరించినట్లు గూడా తెలిసింది. ఈ ప్రాజెక్టు శీఘ్రగతిని అమలు కాగలదని ఆశిస్తున్నాను."

విశాఖపట్నం వద్దనే "కాస్ట్–ఐరన్–సన్‌స్పైపు"ల పరిశ్రమను నెలకొల్పడానికి ఒకసంస్థకు మంజూరుచేయడం జరిగిందని దీనికి పెట్టుబడి 1½ కోట్లు అని శ్రీ శ్రీరామమూర్తి అడిగిన ఇంకో ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

అవసరమైన యంత్రాలను దిగుమతి చేసుకునేందుకు యీ సంస్థ లైసెన్సుకు దరఖాస్తుపెట్టింది కాని విదేశీద్రవ్యం హెచ్చుగా కావలసివున్నందున యీదరఖాస్తును కేంద్రం తిరస్కరించిందనీ, కేంద్రానికి ఆమోదయోగ్యంగా ప్రతిపాదనలు రూపొందిస్తే రాష్ట్రప్రభుత్వం గూడా ఈ విషయంలో సహాయం చేయగలదని సంస్థకు సలహా ఇచ్చామని కూడా ముఖ్యమంత్రిచెప్పారు

ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

పశ్చిమగోదావరి గిరిజన సంక్షేమ సంఘం సూచన

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూలై 25: పశ్చిమ గోదావరి జిల్లా ఏజన్సీప్రాంతంలోని కోట రామచంద్రపురం ఆటవికుల సహకార సంఘానికి, ఇది వరలో యిస్తున్నమాదిరిగా ముందుకూడా వెదురుకొయ్యలు ఏడో ధరకట్టి యివ్వవలెనని, వానిని వేలంచేసేందుకు విరమించాలని, జిల్లా గిరిజన సంక్షేమ సలహాసంఘంవారు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. సమావేశం ఈ మధ్యాహ్నం జిల్లా కలెక్టరు కార్యాలయములో, కలెక్టర్ శ్రీ జి. ఆర్. వాయర్ అధ్యక్షతన జరిగింది.

గోదావరినదిని ఆనుకొనియున్న ఏజన్సీ ప్రాంతంలోని ఆటవికుల ఉపయోగంనిమిత్తం పాండవరంలో మరో సహకార సంఘాన్ని నెలకొల్పవలసిందిగాను, కవ్వాపురం వాస్తవ్యురాలు శ్రీమతి కామమిల్లి వెంకటనరసమ్మగారు వాగ్దానంచేసిన విరాళం 2 ఎకరముల భూమి, 10 వేల రూపాయలూ అంగీకరించి, వానితో కన్నాపురంలో ఒక మాతా శిశు సంరక్షణ కేంద్రం నెలకొల్పవలసిందిగానూ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈ తీర్మానాల నన్నింటిని, సంఘ సభ్యులలో యొకరైన శ్రీ పి.బి. రంగాచార్యులుగారు ప్రతిపాదించారు.

ఏజన్సీప్రాంతంలో నిర్మించవలెనని శిపారసు చేయబడిన ఆహారోత్పత్తి పథకాలను వెంటనే అమలుజరపవలెనని ఏజన్సీప్రాంతంలోని 46 పంచాయతీలలో ప్రతిపంచాయితీలోనూ కనీసం ఒక రేడియో పెట్టి నెలకొల్పవలెనని కూడా తీర్మానించబడింది.

జిల్లా పరిషత్బంధాల శాఖోద్యోగిని కమిటీ సభ్యులుగా చేర్చుకున్నారు.

సిరాజుద్దీన్ అరెస్టు: లంచమిచ్చిన నేరం

కలకత్తా, జులై 28: రేవు సుంకాల చట్టం, విదేశీ ద్రవ్య మారకపు చట్టం, నిబంధనల నుల్లంఘించిన నేరానికి విచారణలో వున్న మహమద్ సిరాజుద్దీన్, ఆయన మేనల్లుడు ఎం. కె. రహిమాన్, నేడు అవినీతి నిరోధక చట్టంక్రింద మరో నేరం నందర్భంలో మళ్ళీ అరెస్టయారు. ఇద్దరినీ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ సి. డి. ఘటకీరి ఎదుట హాజరుపెట్టారు. ఉభయులను చెల 10 వేలు జామీనుపై, విడుదల చేయవలసిందిగా ఆదేశించారు. ఆగస్టు 9 లోగా ఇంకా దర్యాప్తు జరుగుతుంది.

ఒక ఆదాయపుపన్ను అధికారికి పన్నురూపేణా అక్రమంగా కొంత సొమ్ము ముట్టజెప్పినట్లు ఈ ఇద్దరిపై ఆరోపణ జరిగింది. పైగా ఇద్దరూ దేశంవదలి పారిపోవలసినట్లు అనుమానం కలిగిందని పోలీసుల వాదన.

నిజామాబాదుకు రాష్ట్రపతి ప్రయాణం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 29: రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వీరా సంజీవరెడ్డి ఇవ్వాళ ఉదయం ప్రత్యేక రైల్లో బోలారం నుండి నిజామాబాదుజిల్లా పరిషత్తు భవనాల ప్రారంభోత్సవ సందర్భాన నిజామాబాదు వెళ్ళారు. వారు రాత్రికి తిరిగి వస్తారు.

వెంకటగిరి సమితిలో సహకార సేద్యం

నవలయించికైనా పునరావాసం: మూడేళ్ళలోగా కార్యక్రమం పూర్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 28: సహకార సేద్యంపై ప్రయోగాలు జరిపే ప్రయోగాత్మక ప్రాజెక్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెల్లూరుజిల్లాలోని వెంకటగిరి పంచాయతీ సమితిని ఎన్నిక చేసింది.

ఈ సమితిలో 146 గ్రామాలున్నాయి. రాష్ట్రప్రభుత్వం సహకారసేద్య సంఘాలను నెలకొల్పటానికి భూములులేని నిరుపేద కుటుంబాలకు స్థిరనివాసం కల్పించటానికి 250 ఎకరాలు అంతకుమించిన సమగ్ర బ్లాకులను కేటాయించింది. రాష్ట్రప్రభుత్వం అనర్జుతో 10,000 ఎకరాల మాగాణిభూమిని సుమారు 12,000 ఎకరాల మెట్టభూమిని సేకరించుకుంటుంది. తర్వాత ఈ కార్యక్రమంక్రింది ఆ భూములపై సహకారసేద్యసంస్థలకు పట్టాలు పంపిస్తారు.

ఈ భూములతో దరిదాపు 5,210 మంది నిరుపేద కుటుంబాలకు పునరావాసం కల్గిస్తారు. ఈ ప్రాంతం 34 పంచాయతీ సమితులలో విస్తరించుకునియున్నది. భూమిని స్వాధీనముచేసుకోవటం, నిరుపేదలకు పునరావాసం కల్గించే కార్యక్రమం 1963–64 లో ప్రారంభమై మూడేళ్ళలోగా ఆనగా తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు. వెంకటగిరి పంచాయతీసమితిలోని ఆలపాడు ప్రాజెక్టుతాలూకు 1240 ఎకరాలమెట్టభూమి విషయంలో 1963-64 లో సహకార సేద్యానికి పూనుకుంటారు. 124 మంది భూములులేని నిరుపేద కుటుంబాలకు పునరావాసం కల్గిస్తారు.

చేతి పనులు

ఈ క్రిందివన్నీ అతి చౌకగా, సులువుగా, మీరే స్వంతంగా చేసుకొనే పద్ధతులు చేతిపనులు అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. మీకు ఉపయోగించే ఎన్నో ఉన్నాయి.

పరిమళాలు :	దంత రక్షణ :	రోగ విముక్తికి :
గులాబి అత్తరు	చిగుళ్ల రక్తం కట్టేవి	శరీర నొప్పులు
మల్లెల అత్తరు	దుర్వాసనలపోవి	బలహీనతకు
అన్ని అత్తర్లు	నంటి పోటుకి	గుండె జబ్బుకు
అన్ని పెంట్లు	దంతాల గట్టికి	రక్త పోటుకు
అగరు నూనె	పొడర్లు, పేస్టులు	జ్వరం, రొంప
తల నూనెలు	విలాసానికి :	అతిమూత్రం
చలవ నిమ్మనూనె	శరీర తేజస్సుకి	అజీర్ణం
గులాబి పన్నీరు	శిరోజాలు పెంచేవి	తల, నడుం నొప్పులు
పౌడర్లు	పెదవుల రంగు	మూల తంబాకు
అగరుపత్తులు	పొడర్లు, స్నోలు	కడుపు నొప్పికి
ఆరోగ్య పానీయాలు :	వివిధ సబ్బులు	మలబద్ధం
ఆకలి పుట్టించేవి	మొటిమలకు	శరీర పుష్టికి
వాతపైత్యహరాలు	తామర, శోభికి	విషాల విరుగుళ్ళు
రక్త వృద్ధికి	తాంబూల మాత్రలు	తేలు కాటుకు
మంచి బలానికి	అయిన్ క్రీంలు	పాము కాటుకు
రత్నపురుష	వార్నీషులు	నల్లి, చీమ నసింపుకు
షర్బతులు	దీపావళి పరుకులు	ఇంకా ఎన్నో

ఈ పైవన్నీ, యింకా ఎన్నో రకాలు, చేతిపనులు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. రచన: ఎ. యస్ మూర్తి, ఎం.ఏ., రూ. 3-50. పోస్టు ఖర్చు లుచితం. మీరు ఆశ్రద్ధచేస్తే మర్చిపోగలరు. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)కు వ్రాస్తే వి.పి. పోస్టుద్వారా మీకూ పంపబడును.

SWASTIK

పెరుగుతున్నది, నానాటికీ పెరుగుతున్నది...



అనేక సంవత్సరాలుగా ఫలప్రదంగా పెరుగుతున్నది...

ఎస్ట్రెలా సంస్థ మీద భారతీయుల విశ్వాసమే దీనికి కారణం. సాంఘిక భాధ్యత, న్యాయప్రవర్తన, క్షమతా అనేవి పునాదులుగా, ఎస్ట్రెలా భావి కాలంలో కూడా ఈ ప్రజా విశ్వాసానికి పాత్రురాలు కాగలదని ఆశిస్తున్నాము.

ఒకనాటి భావం ఈ నాటి జాతీయ సంస్థ

ఎస్ట్రెలా

బ్యాటరీస్ లిమిటెడ్

బొంబాయి • ఢిల్లీ • కలకత్తా • మద్రాసు • కాన్పూరు

ESG 21 TEL.

కర్నూలు పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య మొన్న కర్నూలుపట్టణంలో పిట్టుమిషనుల, పంపాల కేంద్రానికి ప్రారంభోత్సవముచేశారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి.) గారుకూడా చిత్రంలో ఉన్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad
Phone : Madras 22244 & 21747 Hyderabad42703.